కర్నూలు । నంద్యాల
వార్త
28 మార్చి , 2024 గురువారం పేజీలు 4

# హామీలను అమలు చేయని వైసీపీని సాగనంపాలి : టీజీ భరత్



**నంద్యాల న్యూసిటి, మార్చి 27,ప్రభాతవార్త:** ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయని వైసీపీని ఈఎన్నికల్లో సాగనంపాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలను ఐదేళ్ళయినా పూర్తిస్థాయిలో అమలు చేయ లేదని మండిపడ్డారు. పైగా పేదల కోసం చంద్రబాబు నాయుడు తీసుకువచ్చిన ఎనో ్న మంచి సంక్షేమ పథకాలను ఈప్రభుత్వం అమలు చేయకపోవడం దారుణమన్నారు. రూ.5లకే అన్నం పెట్టె అన్నక్యాంటిన్, సం క్రాంతి కానుక, రంజాన్ తోఫా, కిస్మస్ కాను కలు ఇవ్వకుండా పేదల ఇళ్ళలోసంతోషం లేకుండా చేశారన్నారు. నిబంధనలు పెట్టి పేద ముస్లీంలకు దుల్హన్ పథకం అందకుండా చేశారన్నారు. కరెంటు చార్జీలు తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక చార్జీలు పెంచి పేదలపై భారం వేశారన్నారు. టిడిపి హయా ంలో నిర్మించిన టిడ్కో ఇళ్ల ఈ ఐదేళ్ళల్లో లబ్దిదారులకు అందజేయలేదన్నారు. వైసీపీ ఐదేళ్ళ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడ్డారే తప్ప సంతోషంగా లేరన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను అమలు చేయ కుండా మాట తప్పిన ఈవైసీపీని ఈఎన్నికల్లో సాగనంపాల్సి న అవసరం ఉందని భరత్ పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రా ్టనికి సరైన న్యాయం జరుగుతుం దన్నారు. ఉచిత ఇసుక విధానం తీసుకువచ్చి భవన నిర్మాణ రంగానికి పూర్వవైభవం తీసుకవస్తామని చెప్పారు. చంద్రబాబు మీద ఉన్న నమ్మకంతోనే పారిశ్రామిక వేత్తలు రాష్ట్రానికి తరలివస్తారని చెప్పారు. తమప్రభుత్వం వస్తే 20 లక్షల ఉద్యో ్య గాలు కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా.. ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్లు..!

**నంద్యాల క్రైం, మార్చి 27, ప్రభాతవార్త:** ఏపీ ముఖ్యమంత్రి ఈనెల 28న నంద్యాల జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా ప్రజలకు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా కొన్ని డైవర్షన్ పాయింట్లు ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం ఒక ప్రకటనలో ఎస్పీ మాట్లాడారు. వెంకటేశ్వరపురం నుంచి వచ్చే వాహనాలు టౌన్‌లోకి అనుమతి లేదని వాటిని హైవే మీదుగా డైవర్షన్ చేయడం జరిగింది. వై జంక్షన్, చామకాల్వ నుంచి ఫ్లైఓవర్ మీదుగా బొమ్మల సత్రం, క్రాంతినగర్ తదితర ప్రాంతాలకు వెళ్లే వాహనాలు ఎస్పీజి స్కూల్, రైల్వేస్టేషన్ మీదుగా దారిమల్లించడం జరిగిందన్నారు. ఆళ్లగడ్డ నుంచి వచ్చే వాహనాలు, ప్రజలు బొమ్మలసత్రం వద్ద దింపి ఎస్పీవైరెడ్డి కళాశాల వద్ద కుందూ రివర్ పక్కన గల పారి ్కంగ్ స్థలంలో నిలుపుకోవాలన్నారు. పాణ్యం, బనగానపల్లె, డోన్, నందికోట్కూరు ప్రాంతం నుండి సభకు వచ్చే వాహనాలు ప్రజలను ఐటిసి కంపెనీ వద్ద ప్రజలను దించి ప్రథమనంది పార్కింగ్ ప్రదేశానికి వెళ్లాలి. శ్రీశైలం, ఆత్మకూరు ప్రాంతాల నుండి సభకు వచ్చే వాహనాలు ప్రజలను వైజంక్షన్ చామకాల్వ వద్ద ప్రజలను దింపి ఎస్పీజీ స్కూల్ పార్కింగ్ ప్రదేశానికి వెళ్లాలి. అలాగే జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే మోటార్‌సైకిళ్ళు కార్లు, ఆటోలు, మొదలగు వాహనాలు హోలిక్రాస్ స్కూల్ పార్కింగ్ ప్రదేశం, ఆర్‌కె ఫంక్షన్‌హాల్ వద్ద గల పార్కింగ్ ప్రదేశానికి వెళ్లాలని తెలిపారు.



# కర్నూలులో.. క్రైమ్ డ్రామా..!

- ఎమ్మెల్యే కిడ్నాప్ చేసి హింసించాడని గగ్గోలు
- ఫిర్యాదు కాపీతో పోలీస్ స్టేషన్‌కు పరుగులు
- మీడియాకు వాయిస్... ఆన్‌లైన్‌లో వైరల్
- రాత్రి అలాంటిది ఏమీ లేదంటూ లేఖ విడుదల
- పోలీసులే బలవంతపు రాజీ చేశారనే విమర్శలు
- ఎన్నికల కోడ్ నేపథ్యంలో భయాందోళనలపై చర్యలు లేవా..



**కర్నూలు, ప్రభాతవార్త :**

కర్నూలు నగరంలో ఒక ఎమ్మెల్యే తనను అర్ధరాత్రి కిడ్నాప్ చేయించాడని... ఆపై తీవ్రంగా హింసించారని... చంపుతామని వార్నింగ్ ఇచ్చాడని ఒక పార్టీ కార్యకర్త గగ్గోలు పెట్టాడు. సన్నిహితులతో కలిసి ఫిర్యాదు కాపీ పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాడు. అక్కడ మీడియాకు వివరాలు చెప్పాడు. ఎమ్మెల్యే తనను కిడ్నాప్ చేశాడంటూ వాపోయాడు. ఆ విషయం వైరల్ అయింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పోలీస్ స్టేషన్‌లో ఉన్న ఆయన తర్వాత కనిపించలేదు. రాత్రి అతని పేరు మీద "ఎలాంటి కిడ్నాప్ జరగలేదంటూ" లేఖ విడుదల చేశారు. అయితే ఈ విషయంలో పోలీసులు బలవంతంగా రాజీ చేయించారని విమర్శలు గుప్పుమంటున్నాయి. ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో ఓటర్లను భయాందోళనలకు గురి చేసే కిడ్నాప్ వ్యవహారాలపై కఠినంగా వ్యవహరించాల్సిన పోలీసులు ఫిర్యాదుదారున్ని బెదిరించారా అనే చర్చ కర్నూలు అసెంబ్లీ పరిధిలో జోరుగా సాగుతుంది. అంతకుమించి సదరు ఎమ్మెల్యే కిడ్నాప్ చేసి హింసిస్తాడు అనే భయం ఆ పార్టీ శ్రేణుల్లో ఓటర్లలో కలిగింది. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ విచారణ చేపట్టి ఓటర్లలో ఉన్న భయాన్ని నివృత్తి చేయాల్సిన అవసరం ఉంది.



• వివరాలు 2లో

## ఘనంగా శ్రీ సుధీంద్రతీర్థుల ఆరాధన వేడుకలు



**మంత్రాలయం,మార్చి 27,ప్రభాతవార్త:** కర్ణాటకలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ అనెగొందిలో వెలసిన శ్రీ సుధీంద్రతీర్థుల ఆరాధన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి.మంత్రాలయం శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా పూర్వపుపీఠాధిపతి అయిన శ్రీ సుధీంద్రతీర్థుల బృందావనానికి ప్రత్యేక పూజలు చేశారు. సుప్రభాతసేవ,నిర్మల విసర్జన సేవ,మంగళ హారతులిచ్చి భక్తులను ఆశీర్వదించారు.తరలివచ్చిన భక్తులకు పీఠాధిపతి తప్త ముద్రధారణ చేశారు.అనంతరం భక్తులకు అనుగ్రహ స ందేశం ఇచ్చారు.ఈవేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.

## శ్రీమఠం హుండీ ఆదాయం రూ.2.30 కోట్లు



**మంత్రాలయం,మార్చి 27,ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రా లయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో మార్చి నెలకు గాను రూ.2,30,26,480 హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు బుధవారం విలేకరులకు తెలిపారు.29 రోజులకు గాను ఈ హుండీ ఆదాయం వచ్చినట్లు చెప్పారు.ఇందులో బంగారం 81 గ్రాములు,వెండి 848 గ్రాములు భక్తులు కానుకల రూపంలో సమరి ్పంచినట్లు వెల్లడించారు.ఈ హుండీ ఆదాయాన్ని శ్రీమఠం బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు.

## 'కోట్ల' పంచన.. మార్కెట్‌యార్డు చైర్మన్'..!

: వైసిపిని వీడి టిడిపిలో చేరిన రాజా నారాయణమూర్తి
: కోట్ల కుటుంబం మాసొంతిల్లు.... అందుకే చేరానన్న రాజా
: రాజా బాటలోనే మరికొందరు వస్తున్నారన్న కోట్ల సుజాతమ్మ
: టిడిపిలో చేరుతున్న నేతల సంకేతమే 'మార్పుకు నాంది'
: ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి చేసింది నేనేనన్న కోట్ల



**డోన్, మార్చి 27, ప్రభాతవార్త :** వైఎస్ఆర్ పార్టీకి చెందిన డోన్ వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణ మూర్తి ఎట్టకేలకు కోట్ల కుటుంబం పంచన చేరిపోయారు. ముందునుంచి కోట్ల వర్గానికి చెందిన మూర్తి ప్యాపిలి పట్టణంలో తనదైనరీతిలో ప్రత్యేకంగా ఒక వర్గాన్ని ఏర్పాటుచేసుకున్నారు. డోన్ అసెంబ్లీనుంచి కోట్ల కుటుంబం టిడిపి తరుపున పోటీకి వచ్చిన నాటినుంచే రాజా నారాయణమూర్తి వైకాపాను వీడుతున్నట్లు ప్రచారం జరిగింది. ఇందుకు అనుగుణంగానే బుదవారం మాజీ ఎంఎల్‌ఏ కోట్ల సుజాతమ్మ, వారి తనయుడు కోట్ల రాఘవేంద్ర రెడ్డిల సమక్షంలో ఛైర్మన్ మూర్తి వారి అనుచరులు దాదాపు రెండు వందల కుటుంబాలవారు ప్యాపిలి నుంచి ప్రత్యేక వాహనాల్లో డోన్‌కు తరలివచ్చి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పట్టణంలోని సాయి ఫంక్షన్‌హాల్‌లో టిడిపి ప్యాపిలి మండల అద్యక్షులు రామసుబ్బయ్య అద్యక్షతన జరిగిన రాజా నారాయణమూర్తి పార్టీ చేరిక సదస్సుకు సుజాతమ్మ, రాఘవేంద్రరెడ్డిలతోపాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శులు వై నాగేశ్వరరావు, కోట్రికె ఫణిరాజ్, వలసల రామక్రిష్ణ, పార్టీ సీనియర్ నాయకులు తొప్పెల శ్రీనివాసులు, టిఇ కేశన్న గౌడ్‌లు హాజరై ప్రసంగించారు.

**సొంతింటికి వచ్చిన రాజా మూర్తియే 'మార్పుకు నాంది'**

తమ కుటుంబం ఎప్పుడుకూడా ఎవరికీ హాని తలపెట్టబోదని, కేవలం ప్రజాసేవమాత్రమే చేసుకుంటూ ఆస్థులు సంపాదించకుండా, వ్యాపారాలు చేయకుండా ప్రజాసేవకే అంకితమైన కుటుంబమని కోట్ల సుజాతమ్మ అన్నారు. అందరిలాలా డబ్బులు సంపాదిస్తూ వ్యాపారాలు చేసుకుంటూ మాయమాటలతో అభివృద్ధిని చేసినట్లుగా జనాలను నమ్మించేవాళ్ళం తాము కాదని పరోక్షంగా మంత్రి బుగ్గన రాజారెడ్డిపై ఆమె సెటైర్లు వేసారు. మంత్రి చుట్టూవున్న కోటరీమాత్రమే డబ్బులు సంపాదించుకుందని దీంతో మంత్రి నిజస్వరూపాన్ని గుర్తించి ఎంతోమంది నేతలు తమ పంచన చేరేందుకు వస్తున్నారని ఆమె చెప్పారు. కోటరీ మాటలను నమ్మి మూర్తిలాంటి వారిని ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురిచేసిన మంత్రికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. అంతా అప్పులు చేసి రోడ్లు, భవనాలు కడితే అభివృద్ధి అంటారాయని ఆమె ప్రశ్నించారు.

**ఎకసఖ్యం మాటలొద్దు... ప్రజలకు ఉపయోగపడేది చేసింది మేమే:**

డబ్బుందన్న అహంకారంతో ఎకసఖ్యంగా మాట్లాడుతున్నారంటూ మంత్రిపై ఆమె విరుచుకుపడ్డారు. తమకు విమర్శలు చేయాలన్న తలంపు లేదని అయితే ప్రతిచోట ఎకసఖ్యంగా చేస్తున్న మాటలకు బదులిచ్చే ఉద్దే ్శంతోనే తాను ఈ విమర్శలు చేస్తున్నానన్నారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి చేసింది ఎంఎల్‌ఏ ఉంటూ తానేనని తాగునీరు, ఫ్లై ఓవర్ బ్రిడ్జి మొదలుకుని ఇల్లు, కాలనీలు, స్కూల్స్ లెక్కలేనన్ని చేసానని అన్నారు. జనాలకు ఉపయోగపడే పనులను చేసానే తప్ప ప్రచారాలు చేసుకునేందుకు కాదని అన్నారు. ఎవరు ప్రజలకు సేవచేసేవారో జనం బాగా ఆలోచించుకోవాలన్నారు. తాము కేవలం రాజకీయాల్లో ప్రజాసేవను మాత్రమే నమ్ముకున్నామని ఎటువంటి వ్యాపారాలు తమకు లేవని చెప్పారు. ఎవరు ప్రజలకోసం పరితపిస్తారో ఆలోచించుకుని ఎన్నికల్లో పట్టం కట్టాలని సుజాతమ్మ విజ్ఞప్తిచేసారు.

• వివరాలు 2లో

# ఎన్నికల కోడ్ అమలు చేస్తున్నాం

: మీడియా ప్రతినిధులతో కలెక్టర్ డా.సృజన ముఖాముఖి
: ఏప్రిల్ 15 వరకు ఓటర్ ఎన్రోల్ అవకాశం
: ఓటింగ్ శాతం పెంచేందుకు స్వీప్ కార్యక్రమాలు

**కర్నూలు, మార్చి 27, ప్రభాతవార్త :** ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నాటి నుండి ఎమ్‌సిసి అమలు చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీమ్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, వీడియో సర్విలియన్స్ టీంలు, వీడియో వీవింగ్ బృందాలు, ఎలక్షన్ ఎక్స్‌పెండేచర్ మేనేజ్మెంట్ మానిటరింగ్ టీమ్‌లు యాక్టివేట్ అవ్వడం జరిగిందని, స్టాటిక్ సర్విలియన్స్ టీమ్ మాత్రం నోటిఫికేషన్ వచ్చిన తర్వాత యాక్టివేట్ అవ్వడం జరుగుతుందని కలెక్టర్ డా.సృజన పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సాధారణ ఎన్నికల నిర్వహణపై మీడియా ప్రతినిధులతో ఇంటరాక్షన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా జి.సృజన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండి ఓటరుగా ఇంకా నమోదు చేసుకోని యువత ఎవరైనా ఉంటే ఏప్రిల్ 15 లోపు ఓటరుగా నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే సి విజిల్ యాప్ ద్వారా ఎక్కువ ఫిర్యాదులు వచ్చిన జిల్లాలలో మన కర్నూలు జిల్లా 4వ స్థానంలో ఉందన్నారు. సి విజిల్‌లో 251 ఫిర్యాదులు రాగా ,ఇందులో ఎమ్ సిసి ఉల్లంఘన ఫిర్యాదులు 89 ఉన్నాయన్నారు.. వీటిలో సహేతుకమైన ఫిర్యాదులు 61 ఉన్నాయని, వీటన్నిటి పైన యాక్షన్ తీసుకోవడం జరిగిందన్నారు. సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేసే ప్రజల ఐడెంటిటీ సీక్రెట్ గా ఉంచడం జరుగుతుందని,



ప్రజలు ఎవరికి భయపడకుండా ఎక్కడైనా ఎమ్‌సిసి ఉల్లంఘనలు జరిగినట్లయితే ధైర్యంగా సి విజిల్ యాప్ లో ఫిర్యాదులు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎమ్ సిసి ఉల్లంఘనలను పాటించకుండా ప్రచారంలో పాల్గొన్న 21 మంది వాలంటీర్స్ ను సర్వీస్ నుండి తొలగించడం జరిగిందన్నారు. మార్చి 16 నుండి 26 వరకు సీజ్ చేసిన వస్తువులలో కూడా రాష్ట్రంలోనే రెండో స్థానంలో ఉన్నామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో 13 ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, సి సి కెమెరాలను ఏర్పాటు చేసి లైవ్ ఫీడ్ ని కూడా పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. డిసెంబర్ 27 నుండి ఇప్పటివరకు 2 కోట్ల 2 లక్షల 57 వేల రూపాయల విలువగల 76 వేల 686 లీటర్ల లిక్కర్ సీజ్ చేశామని, 3 కోట్ల రూపాయల విలువ చేసే 4.2 కిలోల బంగారం, 60 కిలోల సిల్వర్ సీజ్ చేశామని, రెండున్నర కోట్ల రూపాయల నగదును సీజ్ చేశామని, గత మూడు నెలల నుండి ఇప్పటివరకు మొత్తం 7.5 కోట్ల రూపాయలు సీజ్ చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులలో ఫార్మ్ 7కి సంబంధించి పెట్టుకున్న దరఖాస్తులను మార్చి 16 వ తేది నోటిఫికేషన్ వచ్చిన సమయం నాటికి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను 10 రోజులలో డిస్పోస్ చేయాల్సి ఉందని, మార్చి 26 వ తేది నాటికి పెండింగ్ లో దరఖాస్తులను డిస్పోస్ చేయడం జరిగిందని, ఇప్పటినుండి ఫార్మ్ 7 దరఖాస్తులను తీసుకోవడం జరగదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎక్కడైనా ఎమ్ సిసి ఉల్లంఘనలు జరిగినట్లయితే ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా వారు తన దృష్టికి తీసుకొని రావాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో సమాచార శాఖ ఉపసంచాలకులు జయమ్మ, జిల్లా మీడియా నోడల్ అధికారి వెంకట లక్ష్మమ్మ, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలోకి ఆర్థికమంత్రి బుగ్గన సమక్షంలో 200 మంది చేరిక

**బేతంచెర్ల, మార్చి 27, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్ ్గన రాజేంద్రనాథ్ సమక్షంలో బుధవారం పట్టణంలోని బిఆర్ పేటకు చెందిన 100 మంది, గోర్లగుట్ట గ్రామానికి చెందిన 100 మంది టిడిపిని విడిచి వైఎస్సార్‌సీపీలో చేరారు. అయా గ్రామాలకు చెందిన నాయకుల సమక్షంలో వైఎస్సార్‌సీపీ పార్టీ కండువా కప్పి మంత్రి వారిని పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. చేరిన వారిలో బిఆర్‌పేటకు చెందిన ఎల్ల సుబ్బమ్మ, ఓబులమ్మ, మధుసూధన్‌రావు, భారతీ, సువార్తమ్మ, గోర్లగుట్టకు చెందిన జయరామిరెడ్డి, మాధవాచారి, కూరగాయల లోకేష్, కొట్టాల భూషణం, మద్దిలేటమ్మ, మెట్టుపల్లి చంద్ర, దేరెడ్డి బుడిగి నాగరాజుతో పాటు మరికొంతమంది పార్టీలో చేరడం జరిగింది. ఈసందర ్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధే వైఎస్సార్‌సీపీ గెలుపుకు అండగా నిలుస్తున్నాయన్నారు. పార్టీలో చేరుతున్నవారందరికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టరు బాబురెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, గోర్లగుట్ట ఇంచార్జీ సిహెచ్ లక్ష్మీరెడ్డి, గోర్లగుట్ట నాయకులు చలపతిరెడ్డి, వెంకిరెడ్డిలు ఉన్నారు.



## వైసీపీలో చేరిన జిల్లా జనసేన పోగ్రామ్ కమిటీ నిర్వహణ సభ్యుడు చిన్నబాబు

**బనగానపల్లె,మార్చి27, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ పోగ్రామ్ కమిటీ నిర్వహణ సభ్యుడు చిన్నబాబు అలియాస్ గబ్బర్ సింగ్ బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,బనగానపల్లె నియోజకరవర్గ వైసీపీ యువనేత కాటసాని ఓబుళారెడ్డిల ఆధ్వర్యంలో జనసేన పార్టీని వీడి బుధవారం వైసీపీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్త,ఉమ్మడి జిల్లా



పోగ్రామ్ కమిటీ నిర్వహణ సభ్యుడు చిన్నబాబు(గబ్బర్‌సింగ్) జనసేన పార్టీకి గుడ్‌బై చెప్పడం జరిగిందని చెప్పారు. సినిమా అభిమానం వేరు రాజకీయ అభిమానం వేరని చిన్నబాబు రాకతో ఇది రుజువు కావడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు.జనసేన పార్టీని వీడి వైసీపీలో చేరిన చిన్నబాబుకు వైసీపీలో సముచితస్థానం కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.వైసీపీ రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి అత్తార్ జాహీద్ ఉసేన్,జిల్లా వైసీపీ మైనార్టీసెల్ కార్యదర్శి పెద్దన్న,పాపిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, షేక్షావలి, మొయిన్, ఇర్ఫాన్, కటిక కరీముల్లా, గౌస్‌పీర్ తదితరులు పాల్గొన్నారు.

## తిక్కారెడ్డే అసలైన వైసిపి కోవర్టు..!

- తమపై అసత్య ఆరోపణలు చేస్తే సహించం..
- రాఘవేంద్రరెడ్డికి జైకొట్టిన పెద్దకడుబూరు మండల టిడిపి నేతలు..
- బాలనాగిరెడ్డిని చిత్తుగా ఓడిస్తాం..
- మంత్రాలయం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి,రమాకాంత్‌రెడ్డి

**పెద్దకడుబూరు,మార్చి 27,ప్రభాతవార్త** మంత్రాలయం టిడిపి ఇంచార్ ్జ తిక్కారెడ్డే అసలైన వైసిపి కోవర్టు అని బోయలకు టిడిపి అధిష్టానం సీటు ఇచ్చినందున దానిని ఓర్చుకోలేక ఇండిపెండెంట్‌గా పోటీ చేసి వైసిపి వ్యతిరేక ఓటును చీల్చేందుకు తిక్కారెడ్డి కుట్రలు చేస్తున్నారని, తమపైనే వైసిపి కోవర్టులు అంటూ అసత్య ఆరోపణలు చేయడం తగదని మంత్రాలయం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డిలు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో టిడిపి మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేసి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి పరిచయ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న అన్ని గ్రామాల తెదేపా నాయకులు ఏకతాటిపైకి వచ్చి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డికి జైకొట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత చంద్రబాబునాయుడు దయచూపి బిసి(బోయ)లకు టికెట్ ఇచ్చారని సొంత పార్టీలో ఉన్న తిక్కారెడ్డి రాఘవేంద్రరెడ్డికి సపోర్టు చేయకుండ కుట్రలు చేయడం భాదాకరమన్నారు. ఇప్పటికైనా అధిష్టానం నిర్ణయాన్ని శిరసావహించి పార్టీ సింబల్‌పై పోటీ చేసే తనకు సపోర్టు చేసి సహకరించాలన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలనాగిరెడ్డి అభివృద్ధి ఏమీ చేయలేదని ఆయనను ఓడించేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. నియోజకవర్గంలో చెరువులను



లాభపేక్షతో రైతులకు ఉపయోగపడకుండ చేపల చెరువుగా మార్చారని విమర్శించారు. బిసి నేతకు టికెట్ రావడంతో బాలనాగిరెడ్డికి భయం పట్టుకుందని వారి కార్యకర్తలు జారి పోకుండ ఇంట్లో తలుపులు వేసి ప్రమాణం చేయించుకుంటున్నారని ఎద్దేవ చేశారు. టిడిపి నాయకులంతా కలిసికట్టుగా మంత్రాలయంలో టిడిపి జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న,టిడిపి మహిళా నేతలు నరవ శశిరేఖ, బేగం, రామకృష్ణారెడ్డి, రామిరెడ్డి,ముత్తురెడ్డి,సురేష్ నాయుడు, ఏసేపు, మల్లికార్జున,హనుమంతరెడ్డి,విజయ్‌కుమార్,గోపాల్‌రెడ్డి, బాబురావు, అన్ని గ్రామాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షేక్ ఫాతిమా మృతికి బీసీ ఇందిరారెడ్డి సంతాపం

**బనగానపల్లెరూరల్, మార్చి27, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక ఖాజీవాడ కాలనీకి చెందిన షేక్ ఫాతిమా(60) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి, తేదేపా అవుకు మండల నాయకుడు వంగల పరమేశ్వరరెడ్డితో కలిసి ఫాతిమా భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బీసీ ఇందిరారెడ్డి వెంట వెల్‌కం ఫోటోస్టూడియో అల్తాఫ్ ఉన్నారు.

## ఆదోని బార్ అసోసియేషన్ ఎన్నికల్లో సుందర్‌సింగ్ విజయం

**– 264 ఓట్లకు గానూ 236 ఓట్లు పోల్ – 46 ఓట్ల తేడాతో విజయం**

**ఆదోనిలీగల్, మార్చి27, ప్రభాతవార్త;** ఆదోని బార్ అసోసియేషన్ ఎన్నికల్లో సుందర్ సింగ్ ప్యానెల్ బుధవారం విజయం సాధించింది. 264 మంది న్యాయవాదులు ఓటింగ్ కోసం నమోదు చేసుకోగా 236 మంది న్యాయవాదులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో సుందర్‌సింగ్‌కు 141 ఓట్లు పోల్ అవ్వగా, అనితాభాయికి 95 ఓట్లు వచ్చాయి. ఉపాధ్యక్షుడు జనార్ధన్‌కు 159 ఓట్లు రాగా, ఆయన్నకు 77 ఓట్లు వచ్చాయి. కార్యదర్శిగా సురేంద్రకుమార్‌కు 144 ఓట్లు రాగా లోకేష్‌కుమార్‌కు 92 ఓట్లు వచ్చాయి. కోశాధికారిగా బరిలో ఉన్న లతీఫ్‌అహ్మద్‌కు 151 ఓట్లు రాగా అబ్దుల్ అన్సారీకి 81 ఓట్లు వచ్చాయని ఎన్నికల అధికారులు, సీనియర్ న్యాయవాదులు శ్రీరాములు, రామలింగ తెలిపారు. విధి నిర్వహణలో ప్రజలకు అందుబాటులో ఉంటూ న్యాయాన్ని గెలిపించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తామని చెప్పారు. తమ గెలుపుకు సహకరించిన అందరికీ వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సమస్యాత్మకత గ్రామాల్లో పోలీసుల నాకబందీ



**క్రిష్ణగిరి, మార్చి27, ప్రభాతవార్త :** మండలంలో రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని క్రిష్ణగిరి యస్.ఐ చంద్రశేఖర్‌రెడ్డి తన సిబ్బందితో పాటు, సి.ఆర్.పి.యఫ్ బలగాలతో నాకబందీ నిర్వహించారు. బుధవారం రోజు మండలంలోని టి.గోకులపాడు, తొగర్చేడు, ఎరుకలచెర్వు ,క్రిష్ణగిరిలలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా అల్లర్లకు పాల్పడిన అవాంచనీయ సంఘటనలు జరిగిన వారిపైన గట్టి పోలీసు యాక్షన్ ఉంటుందన్నారు. కనుక ఎన్నికల్లో ఎవరు గొడవల జోలికి వెళ్లకూడదన్నారు.

## హోమియోపతి వైద్యంలో ఆళ్లగడ్డ వాసికి అంతర్జాతీయ అవార్డు



**ఆళ్లగడ్డ, మార్చి 27, ప్రభాతవార్త:** సోరియాసిస్ వ్యాధిని హోమియోపతి వైద్యంతో అంతమొందించిన డా.ఎ వి రామ సుబ్రమణ్యం వైద్యసేవలకు బ్యాంకాక్‌లో అంతర్జాతీయ సి ఓ ఎ అవార్డు అందు కోవడం హార్షణీయమని అర్యవైశ్య సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు ఆత్మకూరు సుబ్రమణ్యం, అవోపా ఆళ్లగడ్డ అధ్యక్షులు జి వెంకటసుబ్బయ్య, ఆర్యవైశ్యం సంఘం ఆళ్లగడ్డ అమ్మవారిశాల అధ్యక్షులు వినోద్‌లు తెలిపారు. బుదవారం ఆళ్లగడ్డ అమ్మవారిశాలలో ఆర్యవైశ్యసంఘం అవోపా అధ్వర్యంలో డా.ఎ వి రామసుబ్రమణ్యంను పూలమాలలు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ వాసి డా.ఎవి సుబ్రమణ్యం సోరియాసిస్ అనే వ్యాధిపై పరిశోదన చేసి సుమారు వందకు పైబడిన కేసులు హోమియోపతి వైద్యంతో నయం చేసి హోమియోపతిలో అద్భుతాలు సృష్టించి అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు పొంది అవార్డు అందుకోవడం ఆళ్లగడ్డకే గర్వకారణం అన్నారు. అనంతరం సన్మానగ్రహిత డా. సుబ్రమణ్యం మాట్లాడుతూ సోరియాసిస్ అనేవ్యాధి శరీరంపై పొలుసులుగా వస్తుందని ఇది ఇమ్యూనిటికి సబంధించిన వ్యాధి అన్నారు. ఇది అంటువ్యాధి కాదని వ్యాధిగ్రస్థులు భయపడాల్సిన అవసరం తేదన్నారు. సోరియాసిస్ వ్యాధితో పాటు దీర్ఘకాలిక అన్ని వ్యాధులకు హోమియోపతిలో మంచి వైద్యం లభిస్తుందన్నారు. దర్మటాలాజి విభాగంలో సి ఒ ఏ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని ఈఅవార్డు నాలో బాధ్యతలను మరింతగా పెంచిందన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి విజయ్, రోటరీ క్లబ్ సభ్యులు రవి, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## తెదేపాలో చేరిన కాసేపటికే ... వైకాపాలో చేరిన వార్డు మెంబర్



**వెల్దుర్తి, మార్చి27, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని వైకాపాకు చెందిన వెల్దుర్తి గ్రామపంచాయతీ 5వ వార్డు మెంబర్ సురేష్ బుధవారం ఉదయం తెదేపాలో చేరి పార్టీ కండువా కప్పుకున్నారు. కాసేపటికే తిరిగి వైకాపా కార్యాలయం చేరుకొని మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి, జడ్పీటిసి దాదిపోగు సుంకన్న ఎదుట పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమవుతుందని తిరిగి వైకాపాలోకి వచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు వెంకటనాయుడు, జి.యస్.ఆరిఫ్, రాజు, దేవరాజు, డేవిడ్, యల్లక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హామిలను అమలు చేయని జగన్ ఏమోహం పెట్టుకొని నంద్యాలకు వస్తున్నారు-గౌరుచరితారెడ్డి



**కర్నూలు న్యూసిటి మార్చి 27, ప్రభాత వార్త:** జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రాకముందు ఏవేవో గొప్ప హామిలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక 99 హామిలు నెరవేర్చాను అని గొప్పలుచెప్పుకుంటున్నారని విమర్శించార. అపద్దపు హామిలు ఇచ్చి ఇప్పుడు ఏ మోహం పెట్టుకొని ప్రజలను ఓటు అడగడానికి వస్తున్నారని పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి గౌరుచరితారెడ్డి విమర్శించారు. 25 ఎంపీలను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేకహోదాను తీసుకువస్తానని అపద్దపు హామి ఇచ్చారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక యువత గంజాయి మత్తుకు బానిస అయ్యేలా చేశావ్ అని పలు అంశాలపై విమర్శించారు. ఈకార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు విశ్వేశ్వర్‌రెడ్డి, పాణ్యం తెలుగుయువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, రాయలసీమ విద్యార్థి విభాగం జేఏసి అధ్యక్షులు శ్రీరాములు, నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిఎంం జగన్ రాత్రి బసకు స్థలం పరిశీలన

**తుగ్గలి, మార్చి 27, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేము సిద్ధం బస్సు యాత్ర సందర్భంగా ఈ నెల 29న రాత్రి బస చేయనున్న స్థల ప్రాంగణాన్ని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ స్థానిక వైసిపి నాయకులు శ్రీనివాసులురెడ్డి, మండల కన్వీనర్ జిట్టా నాగేష్, జడ్‌పిటిసి సభ్యుడు పులికొండ నాయక్, యువ నాయకుడు మోహన్‌రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ 29న రాత్రి తుగ్గలి సమీపాన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాత్రి బస చేయనున్నారు. 30న ఉదయం అనంతపురం జిల్లాలోకి బస్సుయాత్ర ప్రవేశిస్తుందని తెలిపారు. విద్యా కమిటీ చైర్మన్ గుంతా రఘు, వెంకటేష్ నాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరిక



**పెద్దకడుబూరు, మార్చి 27, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నౌలకల్ గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు మానప్ప, రాజు వీరితో పాటు మరికొంతమంది వైసిపి కార్యకర్తలు బుధవారం టిడిపిలో చేరారు. వీరికి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి, రమాకాంత్ రెడ్డిలు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నౌలకల్ టిడిపి నాయకులు నాగేష్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

**తుగ్గలి, మార్చి 27, ప్రభాతవార్త :** తుగ్గలి మండలంలో బుధవారం పది పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. చివరిరోజున విద్యార్థులు ఉత్సాహంతో పరీక్షకు హాజరయ్యారు. మండలంలో నాలుగు సెంటర్లలో 675మంది విద్యార్థులకు గాను 651మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 24మంది విద్యార్థులు చివరి పరీక్షకు గైర్హాజరైనట్లు రమా వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలో పదవ తరగతి పరీక్షలకు 96శాతం విద్యార్థులు హాజరయ్యారని ఎంఈఓ తెలిపారు. పబ్లిక్ పరీక్షల నుంచి విద్యార్థులకు ఉపశమనం కలగడంతో విద్యార్థులు రెట్టింపు ఉత్సాహంతో పరీక్ష హాల్ నుంచి బయటకు వచ్చారు. పరీక్షలు అనంతరం విద్యార్థులందరు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ తమ స్నేహాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు తమ సెల్‌ఫోన్ నంబర్లు అడిగి తెలుసుకున్నారు.

## రెడ్డి అంబమ్మకు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి నివాళి



**పెద్దకడుబూరు, మార్చి 27, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామానికి చెందిన వైసిపి నేత రామలింగారెడ్డి మాతృమూర్తి, సచివాలయ జేఏసి కన్వీనర్ రవిచంద్రారెడ్డి నాన్నమ్మ రెడ్డి అంబమ్మ(94) మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసిపి మండల నేతలు పురుషోత్తమ్‌రెడ్డి, రామోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలు బుధవారం రెడ్డి అంబమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబమ్మ గ్రామంలోని పేదప్రజల కోసం ఎన్నో మంచిపనులు చేశారని ఆమె మృతి గ్రామానికి తీరనిలోటు అని వారి కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త వహించండి

**:- ఎస్ఐ పెద్దయ్య నాయుడు**

**హొళగుంద, మార్చి 27, ప్రభాతవార్త :** సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త వహించాలని ఎస్ఐ పెద్దయ్య నాయుడు అన్నారు. బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల నుండి డబ్బులు దోచుకుంటున్నారన్నారు. ప్రజలు కూడా లింకులు, ఫోన్ సంభాషణలో బా ్యంకు ఖాతా, ఏటిఎం నంబర్, ఓటిపిలు ఎవ్వరికి కూడా షేర్ చేయొద్దని సూచించారు. ముఖ్యంగా కొత్త వ్యక్తులకు వేలిముద్రలు ఇవ్వవద్దని అన్నారు. అలాగే ఎవరైనా ఫోన్ సంభాషణలో తమ ఖాతా నంబరు, ఏటిఎం నంబర్, లింక్ క్లిక్ చేయాలని, ఓటిపిలు చెప్పండని అడిగితే ఎవ్వరు చెప్పరాదని గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేస్తే దగ్గరల్లో బ్యాంకుకు లేదా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. కొత్త వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేస్తే జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## బోదకాలు వ్యాదిగ్రస్తులకు కిట్లు పంపినీ



**నంద్యాల, హస్పటల్, మార్చి27, ప్రభాతవార్త :** నంద్యాల పట్టణంలో బోదకాలు వ్యాదిగ్రస్తుకలు మార్పిడిటి కిట్లు పంపిణీ చేశామని జిల్లా వైద్యాదికారి వెంకటరమణ చెప్పారు. బుదవారము వైద్యాదికారి మలేరియా అదికారి నేతృత్వ ంలో బోదకాలు వ్యాదిగ్రస్తులకు మార్పిడిటి కిట్లను అందించారు. వ్యాది నయము కావల్సిన మందులు తీసుకోవాలని సూచించారు. వరప్రసాదరెడ్డి వెంకటేశ్వరరెడ్డి అరోగ్యకార్యకర్తలుచపాల్గొన్నారు.

## అడుగంటి కుందు పార్కులో ఎండుతున్న మొక్కలు - నీరందించిండి

**కోవెలకుంట్ల, మార్చి 27, ప్రభాతవార్త :** పట్ట శివారులో డాక్టరు రామిరెడ్డి అర్థిక సహాయంతో నిర్మించి పార్కులో మొక్కలు ఎండుతున్నాయని వాటిని నీరందించాలని గ్రామ పంచాయితీ సర్పంచు సందర్శకులు కోరుతున్నారు. ఇటీవల కుందు నది ఒడ్డున డాక్టరు రామిరెడ్డి అర్థిక సహాయంతో అందమైపార్కును నిర్మించారు దానికి కుందు నుండి నీటిని సరఫరా చేసేవారు అయితే ప్రస్తుతము కుందు అడుగంటి పోవడముతో అక్కడ పూలమొక్కలు తదితర మొక్కలు ఎండుతున్నాయి. దీనితో పార్కు పూర్తిగా కళ తప్పింది. ఈ పార్కు కోవెలకుంట్లకే తమానికము ఇక్కడికి మండలం నలుమూలల నుండి సాయంత్రము సందర్శకులు వస్తున్నారు. అయితే ప్రస్తుతము నీరు లేక పార్కులో మొక్కలు ఎండుతున్నాయని వారు అంటున్నారు. పొట్టిపాడు సిపిడబ్యు స్కీ ంకు సందించి పైపులైను పార్కులో నుండే వెళ్లుతున్నది కావున అక్కడ ఒక్క వీలు ఏర్పాలు చేసి పార్కులో పచ్చదనము కాపాడాలని సందర్శకులు కోరుతున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

**కొత్తపల్లి, మార్చి27, ప్రభాతవార్త :** ఈ నెల 18వ తేది నుండి జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు బుదవారం సాంఘీకశాస్త్రం పరీక్షతో ప్రదజాంతంగా ముగిశాయి. పరీక్షలు మొదలైన నాటినుంచి పూర్తి అయ్యేవరకు పరీక్షల నిర్వహణ అధికారులు ఇబ్రహీం, రఘుస్వామిలు విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించారు. చివరి రోజు సాంఘీకశాస్త్రం పరీక్షకు కొత్తపల్లి పరీక్షకేంద్రంలో 173 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సిఉండగా 147 మంది హాజరుకాగా 26 మంది విద్యార్థులు గైహాజరు అయ్యారని గోకవరం పరీక్ష కేంద్రంలో 100మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సిఉండగా 81 మంది పరీక్ష రాశారని 19 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదని పరీక్షల నిర్వహణ అధికారులు తెలిపారు. కొత్తపల్లి పరీక్ష కేంద్రాన్ని నంద్యాల జిల్లా డీప్యూటీ డీఈఓ ఎం.మహబుబ్ భేగ్, గోకవరం పరీక్ష కేంద్రాన్ని కొత్తపల్లి ఎంఈఓ-2 ఇనాయతుల్లాలు తనిఖీ చేశారు. విద్యార్థుల పరీక్షల సరళిని పరీక్షించారు.

## ఎలుగుబంటి సంచరిస్తోందంటూ.. భయాందోళనలో జనం

**కొత్తపల్లి, మార్చి27, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామ పొలిమేరలో ఎలుగుబంటి సంచరిస్తోందంటూ జనం భయాందోళనకు గురౌతున్నారు. బుధవారం ఎదురుపాడు తిమ్మరాజుకుంట చెరువు సమీపంలో గొర్రెల కాపారుడు చింతలయ్య ప్రత్యక్షంగా ఎలుగుబంటిని చూశారు. అక్కడ ఉన్న గొర్రెల కాపారులు కేకలు వేయడంతో అక్కడ నుంచి నీటిమునక పొలాల్లోకి పరారయ్యిందని వారు తెలిపారు.

## జు క్రైస్థవుల అభ్యున్నతికి కృసి చేసింది టిడిపి ప్రభుత్వమే -బిసి



**కోవెలకుంట్ల, మార్చి 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న క్రైస్తవుల అభ్యున్నతికి తెలుగు దేశం ప్రభుత్వంహయాలో ఎంతో మేలు చేసిందని మాజీ యంయల్ఏ బిసి జనార్ధనరెడ్డి అన్నారు. బుధవారము పేరా ఫంక్షన్ హాలునందు డాక్టరు పేరా శ్రీధరరెడ్డి అద్వర్యంలో చర్చిల పాదర్లు మాజీ యంయల్ఏ బిసిని సన్మానించారు. ఈసందర్భముగా మాట్లాడుతూ గతంలో తెలుగు దేశ ప్రభుత్వం హయంలో క్రైస్తవులకు ఎంతో మేలు జరిగిందని చెప్పారు. వారికి ప్రతి ఏడాది క్రిష్టమస్ సందర్భముగా క్రిస్టమస్ కానుక అందించడమే కాకుండా అనేక చర్చిలకు మరమ్మత్తులకు అర్థిక సహాయం చేసిందన్నారు. ఈకార్యక్రమంలో కోవెలకుంట్ల మండల చర్చిల పాస్టర్స్ మరియు మండల తెలుగు దేశం నాయకులు మరళఅ, పెనుగొండ రాజశేఖరు, తదితరులు పాల్గొన్నారు.

## బాటసార్లులకు వేసవి దాహార్తి తీర్చడానికి చలివేంద్రము

**కోవెలకుంట్ల, మార్చి 27, ప్రభాతవార్త :** వేసవిలో బాటసార్లు వేసవి దాహర్తి తీర్చుడానికి చలివేంద్రము, అందులో మజ్జిగ కేంద్రము ఏర్పాటు చేశామని మండల కార్పెంటర్ల సంఘం అద్యక్షులు ముత్యాల రామాంజనేయులు చెప్పారు. బుదవారము కోవెలకుంట్ల పట్టణంలోని అంజనేయ స్వామి విగ్రహము వద్ద కార్పెంటర్ల సంఘం అద్వర్యములో చలి వేంద్రము ఏర్పాటు చేశారు ముందుగా స్వామి విగ్రహానికి పూజలు చేసి చలిలవేంద్రము ప్రారంబించి సాయంత్రము వరకు మజ్జిగను సుమారు 500లీటర్ల మజ్జిగను పంపినీ చేశారు ఈసందర్భముగా సంఘం అద్యక్షులు మాట్లాడుతూ ఇక్కడి నేటి నుండి అనునిత్యము చలివేంద్రము కొనసాగుతుందని అలాగే వారానికి మూడు రోజుల పాటు మజ్జిగ ఉదయం నుండి సాయంత్రము 5గంటల వరకు పంపినీ చేస్తామన్నారు. ఈ కార్యాక్రమంలో సంఘం ఉపాద్యక్షులు వలి, సెక్రటరీ దస్తగిరి, గైరవాద్యక్షులు రమణయ్య. కోశాదికారి సు బ్రమణ్యాచారి, ఉదయంకుమారు,. రామచంద్రచారి రంగయ్య చారి, గురువయ్య, హమ్మద్, బ్రహ్మయ్యచారి, నూరుబాష, మనోహరు, రామయ్యచారి తదితరుల పాల్గొన్నారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**గోనెగండ్ల మార్చి 27 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వేముగోడు గ్రామంలో మంగళవారం రాత్రి అర్జునుడు (43) అనే వ్యక్తి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ రామకృష్ణయ్య తెలిపారు. వారు ఆందించిన సమాచారం మేరకు అర్జునుడుకు భార్య పద్మావతి, ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు. రెండు ఎకరాల పొలం ఉంది. వ్యవసాయం చేస్తు జీవనం సాగిస్తున్నారు. అయితే గత రెండు మూడేళ్లుగా పలు రకాల పంటలు సాగు చేసినప్పటికి పంటలు సక్రమంగా పండలేదు. దీంతో పెట్టిన పెట్టుబడి కూడా చెతికి అందలేదు. అప్పులు చేసి వ్యవసాయం చేయాల్సి వచ్చింది. ఈఏడాది పత్తి, వేరుశనగ పంటలను సాగు చేశాడు. అయితే పంటలు దిగుబడి రాలేదు. గతంలో చేసి అప్పు ప్రస్తుతం చేసిన అప్పులు మొత్తం కలిపి రూ.5లక్షలకు చేరింది. అప్పులు ఇచ్చినవారు ఒత్తిడి చేయడంతో అప్పులు ఏలా తీర్చాలి అని మానసిక క్షోభకు గురై మంగళవారం రాత్రి ఇంట్లో అందరు నిద్రిస్తున్న సమయంలో ఇంటి హర్సికి ఉన్న ఇనుప కొక్కికి తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీన్ని గమనించిన కుటుంబసభ్యులు చికిత్సకు తీసుకువెళ్లెందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు తెలుసుకున్నారు. భార్య పద్మావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు చెల్లించాలి

**గడివేముల, మార్చి27, ప్రభాతవార్త;**

ఉపాధ్యాయ, ఉద్యోగుల పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నగిరి శ్రీనివాసులు రాష్ట్ర ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. బుధవారం గడివేములలో జరిగిన ఏపీటీఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెలలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డి అధ్యక్షతన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ప్రావిడెంట్ ఫండ్, ఏపీజీఎల్ఐ లోన్‌లు, డీఏ బకాయిలు మరియు సరెండర్ లీవ్ నగదు బకాయిల మొత్తం రూ.5,500 కోట్లు ఉపాధ్యాయ, ఉద్యోగుల ఖాతాలకు మార్చి నెలాఖరు నాటికి జమ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ ఉపాధ్యాయ, ఉద్యోగులకు సదరు బకాయిలను చెల్లించిన దాఖలాలు లేవన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరం (ఫైనాన్స్ ఇయర్) ముగియడానికి కేవలం నాలుగు రోజుల సమయం మాత్రమే ఉన్నందున రూ.5,500 కోట్లు బకాయిలను దరకాస్తు చేసుకున్న ఉపాధ్యాయ, ఉద్యోగుల ఖాతాలకు తక్షణమే జమ చేయాలని ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరారు. పాఠశాల నిర్వహణ, స్కూల్ కాంప్లెక్స్ మరియు ఎఆర్‌సీ నిర్వహణ నిధులను విద్యా సంవత్సరంలో చెల్లించకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్.మహబూబ్‌బాషా, ఎ.నాగన్న, జిల్లా కార్యదర్శి ఆవుల మునిస్వామి, గడివేముల మండలశాఖ అధ్యక్షులు ఎల్.బాలస్వామి, ప్రధాన కార్యదర్శి మానపాటి రవి, నాయకులు కె.రాముడు, మల్లికార్జునయ్య, ఎం.ప్రతాపరెడ్డి, చంద్రశేఖర ఆచారి, మారెన్న, బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలులో.. క్రైమ్ డ్రామా..!

(మొదటి పేజీ తరువాయి ) :

కర్నూలు నగరంలోని రోజా వీదికి చెందిన ఖాద్రి అనే వ్యక్తి మంగళవారం ఉదయం కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు సన్నిహితులతో కలిసి వచ్చారు. అక్కడి వారు ఏం జరిగింది అని ఆయనను అడగడంతో, అర్ధరాత్రి ఇంటి నుంచి తనను కిడ్నాప్ చేసి, ఎమ్మెల్యే ఇంటికి తీసుకువెళ్లి అక్కడ చిత్రహింసలు పెట్టి చంపుతానని బెదిరించారని చెప్పారు. ఆ మేరకు ఫిర్యాదు కాపీ చూపించాడు. దీంతో అక్కడి సిబ్బంది ఆయనను ఇన్స్పెక్టర్ గదికి పంపించారు. ఇన్స్పెక్టర్ గదిలోనే ఆయన మధ్యాహ్నం వరకు కూర్చున్నారు. ఇంతలో విషయం తెలుసుకున్న మీడియా ప్రతినిధులు అక్కడకు చేరుకున్నారు. స్టేషన్ లోపల ఉన్న ఖాద్రీ బయటకు వచ్చి మీడియాతో తన బాధ చెప్పుకున్నారు. ఎమ్మెల్యే అనుచరులు అర్ధరాత్రి తన ఇంటికి వచ్చి తనను కిడ్నాప్ చేసి ఎమ్మెల్యే ఇంటికి తీసుకెళ్లారని, అక్కడ ఎమ్మెల్యే సహా కొందరు కొట్టారని, చంపుతానని బెదిరించారని చెప్పారు. పార్టీ మైనార్టీ విభాగంలో చాలా కాలంగా పని చేస్తున్నానన్నారు. అయితే ఎమ్మెల్యే పనితీరు నచ్చక బయటకు రావడంతో తనపై కక్ష కట్టి కిడ్నాప్ చేసి బెదిరించారని రాసిన ఫిర్యాదును మీడియాకు చూపించాడు. అంతేగాక ఎలక్ట్రానిక్ మీడియా మైకుల ముందు తనను కిడ్నాప్ చేసిన ఎమ్మెల్యే వివరాలు తెలియజేశారు. అంతటితో ఈ విషయం మీడియాలో న్యూస్‌గా వచ్చింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఇన్స్పెక్టర్ గదిలో కూర్చున్న ఆయన తర్వాత మీడియాకు అందుబాటులో లేకుండా పోయారు. రాత్రి అతని పేరు మీద ఒక లేఖను వాట్సాప్ లో మీడియాకు పంపించారు. ఎలాంటి కిడ్నాప్ కానీ, హింసించడం గాని జరగలేదని లేఖలో వివరించారు. మధ్యాహ్నం స్వయంగా మీడియా కెమెరాలు ముందు విషయం చెప్పిన ఖాద్రి రాత్రికి ముఖం చాటేయడంతో... అతనిని మరింతగా భయపెట్టి రాజీ చేశారనే చర్చ జరుగుతుంది. ఫిర్యాదు కాపీతో పోలీసు స్టేషన్‌కు వచ్చిన బాధితుని విచారించి కేసు నమోదు చేయాల్సిన పోలీసులు సుమారు రెండు, మూడు గంటల సేపు స్టేషన్‌లో కూర్చోబెట్టుకుని కేసు నమోదు చేయలేదు. అంతేగాక ఎలాంటి ఫిర్యాదు ఇవ్వలేదని బుకాయిస్తున్నారు. ఈ విషయంలో ఫిర్యాదుకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులే ఎమ్మెల్యేకి చేరవేశారని... ఎమ్మెల్యే సూచనల మేరకు సదరు ఫిర్యాదుదారున్ని మరింతగా భయపెట్టి రాజీ చేశారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. సదరు ఎమ్మెల్యే రికమెండేషన్‌తో అక్కడ పోస్టింగ్ వేయించుకున్న వారే ఇలా చేశారనే విమర్శ కూడా ఉంది. ఇప్పుడే ఇలా ఉంటే ఎన్నికలు సమీపించే కొద్ది పరిస్థితి ఎలా ఉంటుందనే భయం స్థానికులలో నెలకొంది.

అయితే ఎమ్మెల్యే కిడ్నాప్ చేయించాడా లేదా అనే విషయం పక్కన పెడితే... మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కర్నూల్ అసెంబ్లీ పరిధిలో ఎమ్మెల్యే ఒక వ్యక్తిని కిడ్నాప్ చేయించాడట... కొట్టారట... చంపుతాన్ని బెదిరించారట... అనే విషయంపై చర్చ బాగా జరిగింది. దీంతో ఓటర్లలో కొంత భయం నెలకొంది. ఇక ఫిర్యాదుదారుడు భయపడి రాజీ అయ్యాడా... అసలు కిడ్నాప్ జరగలేదా... అనే విషయం కూడా పక్కన పెడితే... ఖాద్రీ స్వయంగా పోలీస్ స్టేషన్కు వచ్చి అక్కడ మీడియాతో మాట్లాడి ప్రజలు భయభ్రాంతులకు గురి చేసి చివరకు ఏమి లేదని చెప్పాడు. ఎన్నికల నేపథ్యంలో ప్రజలను భయపెట్టే విధంగా జరిగిన ఈ సంఘటనలో కిడ్నాప్ జరిగింది వాస్తవం అయితే ఎమ్మెల్యే పైన చర్యలు తీసుకోవాలని... కిడ్నాప్ జరగకపోయినా కిడ్నాప్ జరిగిందని మీడియాలో అసత్య ప్రచారం చేసి ప్రజలను భయపెట్టిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

**వివరణ...** ఈ విషయంపై కర్నూల్ టూ టౌన్ ఇన్స్‌పెక్టర్ ఇంతియాజ్‌ను ప్రభాతవార్త వివరణ కోరడం జరిగింది. ఆయన కిడ్నాప్ వ్యవహారం జరిగిందని కానీ, జరగలేదని కానీ స్పష్టత ఇవ్వలేదు. తనకు ఫిర్యాదు రాలేదని స్పష్టంగా చెప్పారు. అయితే బాధితుడు స్టేషన్‌కు వచ్చాడని అంగీకరించారు. అయితే కిడ్నాప్ వ్యవహారం ఫిర్యాదు విషయంలో కాక మరో విషయంపై స్టేషన్కు వచ్చాడని చెప్పారు. కాగా పోలీసులే రాజీ చేశారని విషయాన్ని ఆయన ఖండించారు. తాము ఎలాంటి రాజీ చేయలేదని ఆయన వివరణ ఇచ్చారు.

## 'కోట్ల' పంచన.. మార్కెట్‌యార్డు చైర్మన్'..!

(మొదటి పేజీ తరువాయి ) :

**మార్పుకు చేరికలే నాంది:** వైఎస్ఆర్, వలసల, తొప్పెల, బుగ్గన

మార్కెట్‌యార్డు చైర్మన్ రాజామూర్తి టిడిపిలో చేరికలే మార్పుకు నాందియని కోట్ల సూర్య అంటే మార్పుయని టిడిపి రాష్ట్ర కార్యదర్శులు వై నాగేశ్వరరావు, వలసల రామక్రిష్ణ, తొప్పెల శ్రీనివాసులు, టిడిపి నాయకులు బుగ్గన ప్రసన్నలక్ష్మి, బుగ్గన ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. అరాచకపాలనను అంతమొందించి రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడబోతుందని అందులో కోట్ల సూర్య డోన్‌నుంచి గెలిచి మంత్రి కాబోతున్నారన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు కోట్రికె ఫణిరాజ్, టిఇ కేశన్నగౌడ్, చంద్రపల్లి ఆచారి, చాటకొండ ఓంప్రకాష్, కొత్తపల్లి రంజిత్, న్యాయవాది శ్రీనివాసభట్, శీలం భాస్కర్‌నాయుడు, ఎర్రగుంట్లపల్లి రమేష్‌రెడ్డి, ప్యాపిలి అంకిరెడ్డి, మర్రి రమణ, రాంబాబురెడ్డి, తోట మనోహర్, సర్పంచ్ చంద్రశేఖర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**సొంతింటికి వచ్చానన్న ఆనందం వుంది: మార్కెట్‌యార్డు చైర్మన్ మూర్తి**

వైకాపాను వీడుతున్నందుకు ఎలాంటి బాదలేదని తాను కోట్ల కుటుంబం రాజకీయంగా తల్లిలాంటిదని అందుకే ఈరోజు మళ్ళీ వారి పంచన చేరుతున్నందుకు తాను సొంతింటికి వచ్చానన్న ఆనందం వుందని మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి చెప్పారు. ఎవరిపై కూడా విమర్శలు గుప్తించకుండా తాను కోట్ల కుటుంబంనుంచే సర్పంచ్ అభ్యర్థిగా అప్పట్లో ఎన్నికల్లో నిలబడ్డానని అయితే కొన్ని కారణాలతో ఓడిపోయానని అప్పట్లో కోట్ల కుటుంబం డోన్‌నుంచి వెళ్లిపోయిన కారణంగా పార్టీ మారిపోయినట్లు చెప్పారు. తిరిగి కోట్ల కుటుంబం డోన్‌కు రావడంతో ఎంతో సంతోషంగా వుందని అందుకే సొంతింటికి చేరుకోవాలన్న ఆనందంతో కోట్ల కుటుంబం వెంట నడిచేందుకు తాను సిద్ధపడ్డానంటూ తన అనుచరవర్గంతో పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. ఈయనతోపాటు దాదాపు 200 కుటుంబాలవారు పార్టీ కండువాలను కప్పుకుని టిడిపిలో చేరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన ఫీట్స్

**కొత్తపల్లి, మార్చి27, ప్రభాతవార్త :**

ఫీట్స్(మూర్చవ్యాధి) రావాడంతో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని ఎం.లింగాపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఎం.లింగాపురం గ్రామానికి చెందిన పల్నాటి నారాయణ కుమారుడు పల్నాటి సుబ్రమణ్యం(31) గ్రామంలో తన ఇంటి వద్ద పిండి జిన్ను పెట్టుకుని జీవనం సాగాస్తున్నారు. బుధవారం సాయంత్రం పిండిజిన్ను లో జోన్నలు పడుతుండగ ఉన్నట్టుండి ఫీట్స్(మూర్చవ్యాధి) రావాడంతో వెల్లెలుకల కింద పడ్డాడు. తలకు తీవ్ర గాయం అయ్యింది. అది గమనించిన కుటుంబీకులు ఆస్పత్రికి తీసుకెల్లేలోపే మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు.



# కేరింతలు..!

● ముగిసిన పదో తరగతి పరీక్షలు.. ● కేరింతలు కొట్టిన విద్యార్థులు.. ● హమ్మయ్య పరీక్షలు ముగిసాయి..

● కేంద్రాల వద్దే విద్యార్థులను చుట్టు ముట్టిన ప్రైవేట్ కళాశాలలు..

● జోరుగా కార్పొరేషన్ కళాశాలల కరపత్రాల పంపిణీ..



**కోసిగి, మార్చి 27, ప్రభాతవార్త :** "ఐదేళ్ల పాటు ఒకే పాఠశాలలో, ఒకే తరగతిలో కలసి సాగారు.. ఇష్టపడి, కష్టపడి చదివారు.. స్నేహితులతో కలసి తిరిగారు.. తిట్టుకున్నారు.. కొట్టుకున్నారు..అరుచుకున్నారు.. అలకలు, కులుకులు ఇలా ఎన్నో మధుర స్మృతులు.. మరెన్నో జ్ఞాపకాలు.. అవన్నీ నెమరువేసుకుంటూ ఒకరినొకరు వీడ్కోలు చెప్పుకున్నారు.. పదో తరగతి పరీక్షలు బుధవారంతో ముగిసాయి.. మధ్యాహ్నం పరీక్షలు పూర్తయి బయటకు రాగానే విద్యార్థులు ఆనందం పంచుకున్నారు.. కాగితాలు గాల్లోకి ఎగరువేస్తూ కేరింతలు కొట్టారు.. మళ్లీ ఎప్పుడు కలుస్తాం అంటూ భారంగా సాగారు"!.. పదో తరగతి పరీక్షలు బుధవారంతో పూర్తయ్యాయి.. ఈ నెల 18వ తేదిన ప్రారంభమైన పరీక్షలు బుధవారంతో ముగిసాయి.. జిల్లాలో 162 కేంద్రాలలో సుమారు 37,801 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయా య్యరు.. ఒక్క విద్యార్థి కూడా మాల్ ప్రాక్టీస్ కింద నమోదు కాకపోవడం విశేషం.. పరీక్షలు పూర్తి కావడంతో విద్యార్థులు తోటి విద్యార్థులతో తమ ఆనందాన్ని పంచుకున్నారు.. పదో తరగతి చివరి రోజు పరీక్ష రాసి బయటకి వచ్చిన విద్యార్థులను జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉంటున్న ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలల పీఆర్వోలు చుట్టుముట్టారు.. తమ కళాశాలలో చేరాలని, ముందుగా చేరిన వారికి ఫీజు రాయితీ ఉంటుందని కరపత్రాలను పంచి ప్రచారం చేసుకున్నారు.. ఇక పరీక్షలు అనంతరం హాస్టల్స్ లో ఉంటు చదువుకుంటున్న విద్యార్థులు పెట్టేబేడా సర్ధుకుని సొంత ఊళ్లకు బయలుదేరి వెళ్లారు.. దీంతో ఆర్టీసీ బస్టాండ్లు, ఆటోలు, ప్రధాన కూడళ్లు కిక్కిరిసి పోయాయి.. పరీక్షలు ప్రశాంతగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు..

**పరీక్షలతో కలవరం..భానుడి వేడితో సతమతం:** ఒకవైపు భానుడి భగభగ.. మరోవైపు పది పరీక్షలతో విద్యార్థులలో నెలకున్న కలవరం ఎట్టికేలకు వీడింది.. బుధవారంతో పది పరీక్షలు ముగియడంతో అటు పిల్లలు, వారి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.. 12 రోజుల నుంచి విద్యార్థులు పది పరీక్షలు రాస్తున్నారు.. చివరి రోజు పరీక్షలు రాసిన విద్యార్థులు బయటకు వచ్చి సంతోషంతగా కేరింతలు కొట్టారు..ముఖ్యంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకొంటూ కన్నీటితో వీడ్కోలు పలికారు.. ఇన్నాళ్లు కలిసిమెలసి ఉన్న స్నేహితులు దూరం అవుతుండడంతో బాధతో వీడ్కోలు పలుకుతున్న సన్నివేశం పలువురిని కంటతడి పెట్టించింది.. వారి వారి గురువులను కలిసి సంతోషాన్ని, బాధను వ్యక్తం చేసి బాయ్ బాయ్ అని చెప్పుకున్నారు..



**ఉన్నత చదువులు చదువుతా: సుప్రజ..**

ఇన్నాళ్లు కలిసి మెలిసి ఉన్న స్నేహితులు దూరం అవుతున్నందుకు బాధగా ఉంది.. అయితే తల్లిదండ్రుల సహకారంతో, గురువుల ఆశీస్సులతో ఉన్నత చదువులు చదివి ఇంజనీరింగ్ చదివి దేశానికి, రాష్ట్రానికి తాను పుట్టిన గడ్డకు సేవ చేయాలనుకుంటున్నాను..



**డాక్టర్‌ను అవుతా:- సుప్రియ..**

డాక్టర్ కావాలని నా కోరిక..ఎంసెట్‌కు ప్రిపేర్ అయి మంచి మార్కులు సాధించి ఉన్నత చదువులు చదివి డాకర్ని అయి పేదలకు మంచి వైద్యం అందించేందుకు నా వంతు కృషి చేసి మా ఇంటి వారి కోరికను నెరవేరుస్తాను..

## తాత పింఛన్ వస్తుందా..

:-జగనన్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా..

:-ఇంటింటికి తిరుగుతూ ఆత్మీయంగా పలకరిస్తున్న మురళీరెడ్డి..



**దుద్ది/అర్లబండ/(కోసిగి), మార్చి 27, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన మోహన్‌రెడ్డి పాలనలో తాతా నీకు పింఛన్ వస్తుందా, జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు మీ కుటుంబానికి చేరుతున్నాయా అంటూ అందరిని కలుపుకుని ఆత్మీయంగా పలకరిస్తూ మురళీమోహన్‌రెడ్డి ఇంటింటికి కలయతిరుగుతూ ప్రచారం చేస్తున్నాడు. మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రెండో రోజు మండల పరిధిలోని దుద్ది, కోల్మాన్‌పేట, అర్లబండ గ్రామాలలో మండల ఇంచార్జ్ మురళీమోహన్‌రెడ్డి మండల నాయకులు ఎంపీపీ లవకుశ ఈరన్న, వైకాపా మండల అధ్యక్షులు బెట్టన్నగౌడ్‌లతో కలసి రానున్న ఎన్నికల్లో ఎంఎల్ఏగా బాలనాగిరెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం చేపట్టారు.. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో వృద్ధుల దగ్గరకు వెళ్లి జగనన్న అందిస్తున్న వృద్ధాప్య పింఛన్‌తో పాటు సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ పలకరిస్తుండడంతో గ్రామస్తులు పులకరించి పోతున్నారు.. ముఖ్యంగా ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పాలనకు ముగ్దులై మరోసారి ఎంఎల్ఏగా బాలనాగిరెడ్డి, ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిలే రావాలని ప్రజలు మురళీమోహన్‌రెడ్డికి చెప్పుతున్నారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదని, ముఖ్యంగా ప్రతి ఒక్కరు లబ్ది పొందిన వారేనన్నారు.. జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి దగ్గరుండి అందరికి అందిస్తున్నాడని, ప్రతి గ్రామంలో సీసీ రోడ్లతో పాటు మంచినీటి సౌకర్యంను పాఠశాలలను ఆధునీకరించి ఉన్నత వైన చదువులు అందిస్తున్నాడని తెలిపారు.. కావున ప్రతి ఒక్కరు ఎంఎల్ఏగా బాలనాగిరెడ్డిని గెలిపించుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో నాయకులు ఉరుకుంద ఈరన్న బోర్డు సభ్యులు బుల్లి నరసింహులు, మల్లికార్జునగౌడ్, యువనాయకులు మఠం జగదీష్‌స్వామి, చూడి బసిరెడ్డి, నాడిగేని నాగరాజు, నేలకోసిగి పశువుల లక్ష్మన్న, కొరివి నాగరాజు, గ్రామాల నాయకులు సర్పంచ్ జయరామ్, నాగేష్, కోల్మాన్‌పేట హనుమంతు, అర్లబండ పరుశురామ్, సచివాలయ కన్వీనర్లు, గృహసాధులు, తదితరులు పాల్గొన్నారు..

## వైభవంగా రంగనాథుని రథోత్సవం



**మద్దికెర,మార్చి 27,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెరవలి గ్రామంలో వెలసిన శ్రీ రంగనాథుని రథోత్సవం బుధవారం అశేష భక్తజనం మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ప్రజలు, భక్తులు ఉదయం నుండి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం గ్రామ పురవీధుల గూండా రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ రథోత్సవంలో ఆంధ్ర,కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. హుండీ లెక్కింపు నేడు దేవస్థానంలో నిర్వహించనున్నట్లు ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ దస్తగిరి గౌడ్‌లు తెలిపారు.

## ప్రింటింగ్ ప్రచురణకర్తలు ఎన్నికల నిబంధనలు పాటించాలి..!

– ఎన్నికల అధికారి/సబ్ కలెక్టర్ శివ నారాయణశర్మ



**ఆదోని రూరల్,మార్చి 27,ప్రభాతవార్త :** సాధారణ ఎన్నికల సందర్భంగా పాంప్లెట్,పోస్టర్స్,ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రచురణకర్తలు ఎన్నికల నిబంధనలు పాటించాలని ఎన్నికల అధికారి/సబ్ కలెక్టర్ శివ నారాయణశర్మ అన్నారు. బుధవారం సబ్ కలెక్టర్ చాంబర్ నందు ప్రింటింగ్ ప్రెస్ అసోసియేషన్ మరియు ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యంతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమించిన నిబంధన గురించి మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశామన్నారు. సెక్షన్ 127(ఎ) ప్రచురణకర్తలు పాటించాల్సిన నిబంధనలు ఏ ప్రింటర్ కూడా ఎన్నికల పాంప్లెట్,పోస్టర్,ప్రింట్ చేసే క్రమంలో పాంప్లెట్,పోస్టర్ మీద ప్రింటింగ్ కారణం,ప్రింటర్,పబ్లిషర్ పేరు చిరునామా తప్పనిసరిగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఎన్నికల కరపత్రాలు,పోస్టర్ల ప్రచురణకు సంబంధించిన ఏవైనా ఉల్లంఘనలు,అక్రమాలకు పాల్పడినట్లు మా దృష్టికి వస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎన్నికల అధికారి/సబ్ కలెక్టర్ శివ నారాయణశర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హసీనా సుల్తానా,డిఎస్పి శివ నారాయణస్వామి,ఎలక్షన్ ఉప తహశీల్దారు రామేశ్వరరెడ్డి, మండల సర్వేయర్ రమణ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జలములేని జగనన్న కాలనీ.. జలం కోసం ధనం వెచ్చించి నిర్మాణాలు..!



**మద్దికెర,మార్చి 27,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో చంద్రన్న పొలంకు ఆనుకుని ఉన్నటువంటి జగనన్న కాలనీలో గత నెలరోజుల నుండి నీరు లేక అవస్థలు పడుతూ డబ్బులతో నీటిని కొనుగోలు చేస్తున్నామని ఇల్లు నిర్మాణం చేపడుతున్న నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మిస్తున మాట వాస్తవమే అయినప్పటికీ నీరు లేకుంటే నిర్మాణలు ఏ విధంగా చేపట్టాలన్నారు. గత పదిరోజుల నుండి రోజుకు రూ.500లు చొప్పున నీటి ట్యాంకు కొనుగోలు చేయవలసి వస్తుందన్నారు. గత నెలరోజుల నుండి నీటి సమస్య ఉన్నదని అధికారుల దగ్గర మొర పెట్టుకున్నా పట్టించుకోవడం లేదన్నారు. అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్ల మాకు మంచి చేసిన నాయకులపై మచ్చ వేయాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని జగనన్న కాలనీకి నీటి సరఫరా చేయాలని వారు కోరారు.

## భక్తులకు మజ్జిగ పంపిణీ..!



**తుగ్గలి,మార్చి 27,ప్రభాతవార్త :** సూర్య భగవానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండడంతో శ్రీ పెరవలి రంగనాథ స్వామి జాతరకు వెళ్లే భక్తులు ఎండవేడిమికి తల్లడిల్లిపోతున్నారు. దీంతో భక్తుల సౌకర్యార్థం తుగ్గలి గ్రామానికి చెందిన బెస్త తిమ్మప్ప తన కుటుంబ సభ్యులతో కలిసి తుగ్గలి పొలిమేర వద్ద ఉచితంగా మజ్జిగను భక్తులకు ఏర్పాటు చేశారు. వేసవి తాపాన్ని తట్టుకునేందుకు భక్తులకు ఎన్ని గ్లాసులు తాగితే అన్ని గ్లాసుల మజ్జిగను అందించారు. ఈ సందర్భంగా బెస్త తిమ్మప్ప మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఏడాది పెరవలి రంగనాథ స్వామి తిరునాళ్లకు వచ్చి వెళ్లే భక్తులకు చల్లని మజ్జిగను ఏర్పాటు చేయడం తనకు ఆనవాయితీగా మారిందన్నారు. ప్రతి ఏడాదిలాగానే ఈ ఏడాది కూడా వేలాదిమంది భక్తులకు మజ్జిగ పంపిణీ చేయడం తనకెంతో సంతృప్తినిచ్చిందని అన్నారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేయడం పట్ల భక్తులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు విజయ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన,తెదేపా,బిజెపి ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా తెర్నేకల్ వెంకప్పకు అవకాశం ఇవ్వండి



**ఆలూరు,మార్చి 27,ప్రభాతవార్త :** జనసేన,తెదేపా,బిజెపి ఉమ్మడి కూటమి ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తెర్నేకల్ వెంకప్పకు అవకాశం ఇవ్వాలని ఆలూరు మండల జనసేన నాయకులు చత్రపతి కోరారు. బుధవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ గత ఐదేళ్ల నుండి ఆలూరు జనసేన తెర్నేకల్ యంకప్ప నియోజకవర్గంలో పర్యటిస్తూ పలు సమస్యలను తెలుసుకుని సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేశారన్నారు. ముఖ్యంగా ఆలూరు ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యపై అనేక మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారన్నారు. అనునిత్యం ప్రజా సమస్యల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న తెర్నేకల్ వెంకప్పకు జనసేన,తెదేపా,బిజెపి ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరారు.

## జిల్లాలో తాగునీటి సమస్యను పరిష్కరించండి



**నంద్యాల టెక్కె, 27 మార్చి, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పరిధిలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదరి ్శ ఎన్.రంగనాయుడు డిమాండ్ చేశారు. బుధవారం నంద్యాల పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లా పరిధిలోని 29మండలాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తాగునీటి బోర్లకు మరమ్మత్తులు చేపట్టేందుకు, మంచినీటి ఇబ ్బంది లేకుండా ఉండేందుకు ప్రభుత ్వం వెంటనే నిధులను విడుదల చేయాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు మంచినీటి పరిష్కారానికి చొరవ చూపి మంచినీటి ఎద్దడిని నివారించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, నాయకులు సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిగా కోసిగి ఈరేష్..



**కోసిగి, మార్చి 27, ప్రభాతవార్త :** అఖిల భారత విద్యార్థి సంఘం (ఎఐఎస్ఎఫ్) జిల్లా కార్యదర్శిగా కోసిగికి చెందిన ఈరేష్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.. బుధవారం ఎమ్మిగనూరులో జరిగిన జిల్లాస్థాయి ఎఐఎస్ఎఫ్ సమావేశంలో సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య, ఎఐఎస్ఎఫ్ జాతీయ మాజీ కార్యదర్శి రంగన్నల ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శిగా కోసిగికి చెందిన ఈరేష్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు..మంత్రాలయం నియోజకవర్గంలో విద్యార్థి సమస్యల పట్ల అలుపెరుగని పోరాటాలు చేసి ఎన్నో సమస్యలను పరిష్కారించేందుకు కృషి చేసిన ఈరేష్‌ను జిల్లా స్థాయి కమిటిలో చేర్చడం హర్షనీయమని కోసిగి సిపిఐ నాయకులు అన్నారు.. తనను కోసిగి నుండి జిల్లా స్థాయికి తీసుకెళ్లిన కమ్యూనిస్టు పెద్దలకు, కోసిగి సిపిఐ నాయకులకు కృతజ్ఞతలను ఈరేష్ తెలియజేసారు..

## రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి



**కర్నూలు మున్సిపల్, మార్చి 27, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో రజక వృత్తిదారులపై జరుగుతున్న సామాజిక దాడులు, దౌర్జన్యాలు అక్రమ కేసులు నివారణకు రజకులకు సామాజిక రక్షణ చట్టం వెంటనే ఏర్పాటు చేయాలని, రాష్ట్ర బడ్జెట్‌లో బిసి సబ్‌ప్లాన్ నిధులను వెనకబడిన తరగతుల సంక్షేమ అభివృద్ధి కొరకు మాత్రమే వినియోగించాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య విజ్ఞప్తి చేశారు. బుధవారం కర్నూలు జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించబడిన చిట్యాల ఐలమ్మ రజక కార్యాలయ భవనం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం భాస్కరయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభకు జిల్లా ప్రధాన కార్యదర్శి గురుశేఖర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరయిన భాస్కర్ మాట్లాడుతూ వీరనారి చిట్యాల ఐలమ్మ నిర్వహించిన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా చేపట్టి, ఈరాష్ట్రంలో రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి కార్మిక కర్షక భవన్‌లో ప్రారంభించబడిన చిట్యాల ఐలమ్మ కార్యాలయం దోహదపడుతుందన్నారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన రిజర్వేషన్ ఫలితాలు రజకుల అభివృద్ధి సంక్షేమానికి ఏమాత్రం ఉపయోగపడలేదని దీనికి కారణం నేటి వరకు పాలించిన పాలక ప్రతిపక్షపార్టీలు అనుసరించిన విధానాలే కారణమని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో నేటికి సామాజిక సేవ వృత్తిగా ఉన్న రజక వృత్తిదారులపై దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు అగ్రవర్ణ పెత్తందారులు బనాయిస్తు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముకన్న, నంద్యాల జిల్లా కన్వీనర్ వెంకటేశ్వర్లు, కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు పర్ల సుంకన్న, శేఖర్, బాబు జిల్లా కమిటీ సభ్యులు నాగరాజు, రమణ, రాంబాబు, కురుమూర్తి, ఎల్లయ్య, రత్నమ్మ, నగర నాయకులు మద్దిలేటి, కర్రెన్న, చందు వీరేష్, పుష్ప, ఈశ్వరమ్మ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన 10వతరగతి పరీక్షలు

● కొత్తగా పాతముచ్చుమర్రి, లక్ష్మాపురం బాలికల గురులం పరీక్షా కేందాలు ఏర్పాటు

**పగిడ్యాల, మార్చి 27,ప్రభాతవార్త :** రాష్ట్రవిద్యాశాఖ2023-2024 విద్యా సంవత్సరానికి 10వతరగతి పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. 10తరతగి పంరీకలు నిర్వహించేందుకుగాను మండలంలోని పాతముచ్చుమర్రి జెడ్పీపాఠశాలలో పరీక్షాకేంద్రం, మండల కేంద్రమైన పగిడ్యాల జెడ్పీపాఠశాలలో పరీక్షాకేంద్రం, లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు. ఈనెల 18వతేదీన ప్రారంభమైన 10వతరగతి పరీక్షలు 27 బుధవారం నాటికి ప్రశాంతంగా పరీక్షలు ముగిశాయి. పాత ముచ్చుమర్రి జెడ్పీపాఠశాల, నెహ్రూనగర్ జెడ్పీపాఠశాల, ప్రాతకోట జెడ్పీపాఠశాలలకు చెందిన విద్యార్థులు పగిడ్యాల జెడ్పీపాఠశాల పరీక్షా కేంద్రంలో గత 32సంవత్సరాలుగా పరీక్షలు రాశారు. అయితే ఎపి మోడల్ స్కూల్ ప్రారంభము కావడంతో పగిడ్యాల జెడ్పీపాఠశాల పరీక్షాకేంద్రం, ఏపి మోడల్‌స్కూల్‌లో పరీక్షా కేంద్రాలలో ఆయా పాఠశాలకు చెందిన విద్యార్థులు పరీక్షలు రాసేవారు.అయితే ప్రథమంగా 2023-2024 సంవత్సరానికిగాను 10వతరగతి పరీక్షలు రాసే విద్యార్థుల సౌకర్యార్థం పాత ముచ్చుమర్రిలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయడంతో ముచ్చుమర్రి విద్యార్థులు, నెహ్రూనగర్ జెడ్పీపాఠశాల రెగ్యూలర్ విద్యార్థులు 115 పరీక్షలు రాశారు. ఏపి మోడల్‌స్కూల్ పరీక్షా కేంద్రంమార్చి లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేశారు. ప్రథమంగా పాత ముచ్చుమర్రి, లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికలపాఠశాలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈనేపథ్యంలో ఎక్కడి విద్యార్థులు అక్కడే పరీక్షలు రాయకుండా జంబ్లింగ్ పద్దతిలో విద్యార్థులకు పరీక్షా కేంద్రాలను అలాంట్ చేశారు. దీంతో పగిడ్యాల జెడ్పీపాఠశాల విద్యార్థులు, ప్రాతకోట జెడ్పీపాఠశాల, కస్తూర్బాపాఠశాల విద్యార్థినీలు ఏపి మోడల్ స్కూల్ విద్యార్థులు లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో పరీక్షా కేంద్రాలో 180మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అదేవిధంగా లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విద్యార్థినీలు పగిడ్యాల జెడ్పీపాఠశాల పరీక్షా కేంద్రంలో 162మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. మూడు పరీక్షా కేంద్రాలలో 457మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి వుండగా 455మంది పరీక్షలు రాయగా ఇద్దరు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ తెలిపారు. పగిడ్యాల పరీక్షా కేంద్రం ఛీఫ్ సూపరింటెండెంట్ కె.మధుసూధనరావు, డిపార్టుమెంట్ అధికారి సత్యనారాయణ, అంబేద్కర్ గురుకులబాలికల పాఠశాల పరీక్షా కేంద్రం ఛీఫ్ సూపరింటెండెంట్ ఎల్లనాయుడు, డిపార్టుమెంటు అధికారి వెంకట్రామిరెడ్డి, ముచ్చుమర్రి జెడ్పీపాఠశాల పరీక్షా కేంద్రం ఛీఫ్ సూపరింటెండెంట్ సలీంభాష,డిపార్టుమెంట్‌అధికారి రషీద్‌మియ్యా 10వతరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయనీ తెలిపారు.

## ఆర్టీసి ఉద్యోగులకు కూడ పోస్టల్ బ్యాలెట్ సదుపాయం



**నంద్యాల విద్య, మార్చి 27, ప్రభాతవార్త:** పోలింగ్ రోజు విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఆర్టీసి ఉద్యోగులకు కూడ పోస్టల్ బ్యాలెట్‌సదుపాయం కల్పించాలని జిల్లా కలెక్టర్లకు ఎన్నికల కమిషన్ అదేశిస్తు ఉత్తర్వులు జారీచేసింది. అలాగే అత్యవసర విభాగాల్లో ఉండే 33 శాఖలకు చెందిన ఉద్యోగులకు కూడ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించేందుకు ఎన్నికల కమిషన్ రంగం సిద్దం చేసింది. రైల్వే, విద్యుత్, ఫైర్, అంబులెన్స్, హెల్త్, పోలీస్, ఫుడ్ కారొ ్పరేషన్‌తో పాటు ఎన్నికల కమిషన్ అనుమతి పొందిన మీడియా సంస్థల్లో పనిచేసే మీడియా ప్రతినిధులకు కూడ పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించింది. ప్రతిఒక్కరు ఓటును సద్వినియోగం చేసుకోవాలనే సంకల్పంతో ఎన్నికల కమిషన్ ఈప్రత్యే కమైన ఏర్పాట్లను చేపట్టింది. అర్హులైన ఓటర్లలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల కమిషన్ అదేశించింది.

## రైతులకు సాగునీరు అందించడమే ధ్యేయం

:- టిడిపి ఎంపి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు



**దేవనకొండ,మార్చి 27,ప్రభాతవార్త :** జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలను పూర్తి చేయడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వచ్చే ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అసంపూర్తి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే ధ్యేయంగా పని చేస్తానని కర్నూలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు అన్నారు. బుధవారం బస్తిపాటి నాగరాజు దేవనకొండలోని టిడిపి కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా మండల టిడిపి నాయకులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వైసిపి ప్రభుత్వంలో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని దీంతో గ్రామాల అభివృద్ధి జరగలేదన్నారు. టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని వచ్చే ఎన్నికల్లో టిడిపి పార్టీని ప్రజలు ఆదరించాలన్నారు. అనంతరం గుండ్లకొండ గ్రామంలో జరిగిన ఓ వివాహ వేడుకలో నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్,టిడిపి నాయకులు బడిగింజల రంగన్న,ఉచ్చీరప్ప, మలకన్న,రామారావునాయుడు,మల్లయ్య,సర్పంచ్ భాస్కర్,కప్పట్రాళ్ల మల్లికార్జున,ఆకులవీరేష్,బండ్లయ్య,రాజశేఖర్‌గౌడ్,రాజాసాహెబ్,రాజగోపాల్ గౌడ్ తదితరులున్నారు.

## బిఎస్ఎన్ఎల్ ల్యాండ్ సేవలు కాపర్ నుండి ఫైబర్‌లోకి మార్పు



**కర్నూలు మున్సిపల్, మార్చి 27, ప్రభాతవార్త:** భారత్ సంచార్ నిగం లిమిటెడ్ బిఎస్ఎన్ఎల్ కాపర్ ద్వారా అందిస్తున్న ల్యాండ్ లైన్ వాయిస్ మరియు ఇంటర్నేషనల్ సేవలను పూర్తిగా ఫైబర్‌లోకి మార్చడం ద్వారా అత్యంత నమ్మకమైన నాణ్యమైన వాయిస్ మరియు అత్యధిక స్పీడ్ 300 ఎంబిపిఎస్ వరకు ఇంటర్నెట్ అందించే ప్రక్రియ శరవేగంగా కొనసాగుతుందని బిఎస్ఎన్ఎల్ కర్నూలు ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ జి రమేష్ తెలిపారు. ప్రకాశ్‌నగర్‌లోని బిఎస్ఎన్ఎల్ భవన్ నందు బుధవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ సాంకేతికంగా వస్తున్నట్లు విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా బిఎస్ఎన్ఎల్ సంస్థ కాపర్ నుండి ఫైబర్ సంపూర్ణంగా మార్చడానికి ల్యాండ్ లైన్ నం.మార్చకుండా ఎటువంటి ఇన్‌స్టాలేషన్ చార్జీలు లేకుండా సెక్యూరిటి డిపాజిట్ లేకుండా ఫైబర్ మోడెం చార్జీలు కస్టమర్లపై పడకుండా మా భాగస్వాములైన టెలికాం ఇన్‌ఫ్రా స్ట్రాక్చర్ ప్రొవైడర్స్ ద్వారా గృహాలు వ్యాపార సంస్థలు,ప్రభుత్వ కార్యాలయాలకు అన్నింటికి కాపర్ నుండి ఎఫ్‌టిటిహెచ్‌లోకి త్వరితగతిన మారుస్తున్నామని తెలిపారు. అతితక్కువ ధరకే అత్యధిక స్పీడ్ ఓటిటి సర్వీసులను అందించడానికి బిఎస్ఎన్ఎల్ సరికొత్త ప్లాన్ ఫైబర్ బేసిక్ ఓటిటి ప్రవేశపెట్టింది. త్వరలో 4జి సర్వీసులు: కర్నూలు బిజినెస్ ఏరియాలో దశలవారికి 4జి సేవలు అందిస్తామని జనరల్ మేనేజరు తెలిపారు. మొదటి విడతలో కర్నూలు నగరంలో 30, నంద్యాల టౌన్‌లో 13 టవర్‌లను 4జిలోకి అతి త్వరలో మారుస్తామని మొత్తం 376 4జి సెల్‌టవర్లను కర్నూలు, నంద్యాల జిల్లాల వ్యాప్తంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. వినియోగదారులు అందరు 4జి సిమ్‌లోకి అప్‌గ్రేడ్ చేసుకొని డికెవైసి చేసుకోవాలన్నారు. డిజిటల్ ఇండియా భాగంగా గతంలో పేపర్ అప్లికేషన్ ద్వారా యాక్టివేషన్ చేయబడిన సిమ్‌లను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈకెవైసీ ద్వారా డిటిటలైజేషన్ రీ వెరిఫికేషన్‌చేయించుకోవాలి. ఈకార్యక్రమంలో డిజిఎం బి సాయినాథ్, ఐఎఫ్ఎడి శ్రీలత, ఏజిఎం సెల్స్ అండ్ మార్కెంటింగ్ వెంకటరాములు, ఎజిఎం అర్బన్ కర్నూలు శ్రీను నాయక్, ఏజిఎం అపరేషన్ పి శ్రీనివాసరావు, ఏజిఎం ప్లానింగ్ వి జాన్సన్, ఏజిఎం ట్రాన్సమిషన్ జి వి మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాలో ఆంధ్రప్రదేశ్ నం.1 స్థానంలో ఉంది

**కర్నూలు విద్య, మార్చి 27, ప్రభాతవార్త:** గంజాయి అక్రమ రవాణాలో ఆంధ్రప్రదేశ్ నం.1 స్థానంలో ఉందని ఎన్ఎస్ఎఫ్ కర్నూలు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి బొగ్గుల ప్రవీణ్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు ప్రవీణ్ మాటాడుతూ అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా డ్రగ్ ఆంధ్రప్రదేశ్‌గా జగన్‌రెడ్డి మార్చారు. ఓటర్లను మత్తు పదార్థాలకు బానిసలుచేసి ఓట్లు దండుకోవాలనే కుట్రచేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని కళాశాలల్లో డ్రగ్స్ సరఫరా యద్దేచ్చాగా జరుగుతుంది. కర్నూలు మెడికల్ కళాశాల, ఒంగోల్ రిమ్స్ కళాశాలలో మెడికల్ విద్యార్థులు పట్టపగలే గంజాయి సేవించి వీధి రౌడీల్లా దాడులు చేస్తున్నారు. గంజాయి వినియోగం ఎక్కవగా ఉన్న రాష్ట్రాల్లో ఏపిని 12వ స్థానానికి తెచ్చారు. టిడిపి హయాంలో ఈజ్‌అఫ్ డూయింగ్‌లో ఏపీ నం.1 స్థానం ఉంటే నేడు గంజాయి అక్రమ రవాణాలో నం.1 స్థానంలో ఉంది. గతంలో గుజరాత్ ముంద్ర పోర్టులో అఫ్గనిస్తాన్ నుండి ఇరాన్ ద్వారా బెజవాడలోని ఆషీ ట్రేడింగ్ కంపెనీ రవాణా చేస్తున్న రూ.72 వేల కోట్ల హెరాయిన్ పట్టుబడింది. నేడు బ్రెజిల్ నుంచి వైజాగ్ పోర్టులో రూ.50 వేల కోట్ల డ్రగ్స్ పట్టుబడిందన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన 10 పరీక్షలు



**హొళగుంద,మార్చి 27,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో ఏ,బి,సి సెంటర్ల లో జరిగిన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని సెంటర్ ఎ,బి,సి కబీర్,రమణయ్య,మల్లికార్జునలు ఎగ్జామ్స్ చీఫ్‌లు తెలిపారు. ఈ సంద ర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంటర్-1లో రెగ్యులర్,ప్రైవేటు 198మందికి గాను 192మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 6మంది గైర్హాజరయ్యారన్నారు. సెంటర్-బి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 198మందికి గాను 191మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 7మంది గైర్హాజరైనట్లు తెలిపారు. సెంటర్-సి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 167మంది గాను 153మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 14మంది గైర్హాజరయ్యారని మొత్తం 563మంది విద్యార్థులకు గాను 536మంది పరీక్షలకు హాజరయ్యారని 27మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదన్నారు.

## మోమిన్ హుసేన్ సాహెబ్ మనవడు టిడిపిలో చేరిక



**ఆత్మకూరు మార్చి27,ప్రభాతవార్త:** ఆత్మకూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఏకదాటిగా 60ఏళ్ళు సర్పంచ్‌గా ఉంటూ దివంగత మోమిన్ హుసేన్ సాహెబ్ ప్రజలకు అనేక సేవలు అందించారు. మోమిన్ హుసేన్ సాహెబ్ చిన్న కుమారుడైన మోమిన్ షఫివుల్లా తనయుడు యువకుడు విద్యావంతుడు స్నేహస్వభావి అయిన మోమిన్ ఇబ్రహీం ఖలీలుల్లా 2002లో మెకానికల్ ఇంజనీరింగ్‌లో పట్టా సాధించారు. 2014లో రాజకీయంలో ప్రవేశించిన ఈయన ప్రస్తుతం మోమిన్ హుసేన్ సాబ్ అంజుమన్ ఏఖబరస్తాన్ కమిటికి చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. టిడిపి శ్రీశైలం అభ్యర్థి, మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఎన్నికల్లో గెలిస్తే పట్టణంలోని ముస్లింల కోసం ఖబరస్తాన్ కొరకు స్థలం కేటాయిస్తాను అని హామీ ఇచ్చి తనకు మద్దతు ఇవ్వాలని కోరగా ఆయన ఆహ్వానం మేరకు తన అనుచర వర్గంతో చర్చించి వారితో కలసి మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో త్వరలో టిడిపిలో చేరబోతున్నట్లు తెలిపారు.

## సభలు, సమావేషాలకు ముందస్తు అనుమతి ఖచ్చితము-కలెక్టరు



**నంద్యాల, మార్చి 27,ప్రభాతవార్త ప్రతినిధి :** రానున్న ఎన్నికలల్లో రాజకీయల నాయకులు సభలు సమావేషాలు నిర్వహిస్తే ముందుగా అనుమతి ఖచ్చితంగా తీసుకోవాలని జిల్లా కలెక్టరు కె.శ్రీనివాసులు చెప్పారు. బుదవారము అయన తన చాంబరులో రాజకీయ నాయకులుతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ ఎన్నికల నియమావలి అమల్లో నున్న నేపద్యములో రాజకీయల పార్టిలు వారి ప్రతినిదులు నిర్వహించే సభలు సమావేశాలలు ర్యాలీ ఊరేగి ంపులు ఇంటింటి ప్రచారము కరపత్రాల పంపినీ తదితర ప్రచార కార్యక్రమాలకు ముందస్తు అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టరు డాక్టరు కె.శ్రీనివాసులు చెప్పారు.ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలకు సంబందించి ఎస్వీఆర్ ఇంజనీరింగు కాలేజిలను గుర్తించామని రాజకీయ పార్టిల అబిప్రాయాఉల సేకరించి అమోదము కొరకు ఎన్నికలకమీషనరు ప్రతిపాదనులు సమర్పంచామని రాజకీయ పార్టిల ప్రతినిదులకు వివరించారు జిల్లా వ్యాప్తంగా మోడల్ కోడ్ ఉల్లఘంగన చర్చలపై ప్రత్యే శ్రద్ద తీసుకుంటుమన్నారు. ఇప్పటి వరకు 40మంది రెగ్యులరు అదికారులకు షాకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. రాజకీయల ప్రచారంలో పాల్గొనే 12మంది వాలంటరీను తొలగించామన్నారు. సివిజిల్ ద్వారా 81పిర్యాదులు అందగా 22 వ్యాసత్గమని తేల్చి తదుపరి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టరు తెలిపారు. అభ్యర్థుల ప్రచారానికి సంబదించి సువిద సర్వీసు ద్వారా 152 దరఖాస్తులు వచ్చాయని అందులో 132 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయడము జరిగిందన్నారు. దరఖాస్తు చేసుకున్న 24గంటల్లో నే అనుమతులు మంజూరు చేయడము జురుగుతుందని కలెక్టరు చెప్పారు. ఓటర్ల జాబితా కు సంబందించి వచ్చే నెల 16వ తేది వరకు కూడా ఫార్మ-6 అభ్యర్థనలు స్వీరించడము జరుగుతుందన్నారు.

## మరోసారి సీఎం జగనన్న విజయం ఖాయం

**- వైసీపీలో చేరిన బందార్లపల్లె టీడీపీ నాయకులు**



**కొలిమిగుండ్ల,మార్చి27,ప్రభాతవార్త:** పార్టీలు,కుల,మతాలకు అతీతంగా రాష్ట్రంలో సంక్షేమ పాలనను అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎంగా గెలవడం తథ్యమని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు.బుధవారం కొలిమిగుండ్ల మండలం బందార్లపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఉయ్యాల మహేశ్వరరెడ్డి,గంగిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి,గంగిరెడ్డి నాగిరెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి,ఉయ్యాల మధుసూదన్‌రెడ్డి,పెద్దిరాజు,రామకృష్ణ తదితర 50 కుటుంబాలకు చెందిన టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వారికి పార్టీ కండువాలు వేసి వైసీపీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అందించిన సంక్షేమ పాలనను చూసి మరోసారి సీఎంగా గెలిపించాలన్న లక్ష్యంతో పెద్దఎత్తున వైసీపీ పార్టీలోకి నాయకులు చేరుతున్నరన్నారు.వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక స్థానాలు వైసీపీ గెలుచుకుని మరోసారి సీఎంగా జగనన్న ప్రమాణస్వీకారం చేస్తారని ఎమ్మెల్యే కాటసాని ధీమా వ్యక్తం చేశారు.బందార్లపల్లె గ్రామంలో ఉయ్యాల గంగిరెడ్డి కుటుంబ సభ్యుల చేరికతో వైఎస్సార్‌సీపీ పార్టీ మరింత బలపడిందని వచ్చే ఎన్నికల్లో గ్రామంలో వైసీపీ మెజార్టీ సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బందార్లపల్లె మాజీ ఎంపిటిసి చింతకుంట మనోహర్,నాగసుబ్బరాయుడు, రాజశేఖర్,సుబ్బయ్య,శివ శంకర్‌రెడ్డి,నూర్‌బాషా,గడ్డం దస్తగిరి,శ్రీనివాసరెడ్డి,కార్తీక్‌రెడ్డి,నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం సుబ్బారెడ్డిని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించడం హర్షించదగ్గ విషయం



**బనగానపల్లెరూరల్, మార్చి27,ప్రభాతవార్త:** ధర్మవరం సుబ్బారెడ్డికి తెదేపా అధిష్ఠానం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించడం హర్షించదగ్గ విషయమని తెదేపా నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు,ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య అన్నారు.అదే విధంగా తెదేపా పార్టీలో కష్టపడే ప్రతిఒక్కరికి అధిష్ఠానం సముచిత స్థానం కల్పించడమే కాకుండా వారికి అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు.బుధవారం బనగానపల్లె పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో గల టంగుటూరి శీనయ్య కార్యాలయం నందు ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ ధర్మవరం సుబ్బారెడ్డికి తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా అవకాశం కల్పించిన తెదేపా అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఏపీ టీడీపీ అధ్యక్షులు అచ్చెన్నాయుడులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నమన్నారు.అదే విధంగా డోన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కోసం ఎంతో కష్టపడి ఎన్నో త్యాగాలు చేసి పార్టీ పటిష్ఠకు కృసి చేస్తూ డోన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా కార్యకర్తలకు అండగా ఉండి మారిన పరిణామాల్లో తేదేపా అధిష్ఠానం డోన్ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిని ప్రకటించినప్పటికి ఎంతో క్రమశిక్షణగా పార్టీ పై వీరవిధేయతగా ఉండడంతోనే అధిష్ఠానం ధర్మవరం సుబ్బారెడ్డిని గుర్తించి తేదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించడం ఎంతో హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. సీనియర్ న్యాయవాది నొస్సం నాగేంద్రారెడ్డి,తెలుగుదేశం పార్టీ మండల కోశాధికారి ఖాదర్,తేదేపా నాయకులు కటికవానికుంట బాలరాజు,యాగంటిపల్లె దస్తగిరి పాల్గొన్నారు.

## చంద్రబాబు సభను విజయవంతం చేయండి - బీసీ



**కొలిమిగుండ్ల,మార్చి27,ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు బనగానపల్లె పర్యటనను విజయవంతం చేయాలని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈనెల 29న శుక్రవారం బనగానపల్లె పర్యటనకు విచ్చేస్తున్న చంద్రబాబుకు నియోజకవర్గ తెలుగు తమ్ముళ్ల ఘనస్వాగతం పలికేలా లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఆయా గ్రామాలకు చెందిన తేదేపా నాయకులకు వాహనాల కేటాయింపు జనసమీకరణ పై దిశానిర్దేశం చేశారు.తేదేపా విజయం కోసం రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని వైసీపీ విముక్త పాలన నినాదంతో టీడీపీ కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వరరెడ్డి,నంద్యాల రామేశ్వరరెడ్డి,వి.ఆర్.లక్ష్మిరెడ్డి,కామిని కృష్ణ రంగారెడ్డి,పోరెడ్డి చిన్నపురెడ్డి,వివిధ గ్రామాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రచారానికి అనుమతులు తీసుకోవాలి - జిల్లా ఎన్నికల అధికారి డా.జి సృజన

కర్నూలు, మార్చి 27, ప్రభాతవార్త : ప్రచారానికి నిర్దేశించిన విధంగా అనుమతులు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ డా.జి.సృజన రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సమీక్ష సమావేశం నిర్వహించారు. డా.జి.సృజన మాట్లాడుతూ జిల్లాలో రాజకీయ పార్టీలు ఎన్నికల మీటింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నా, ర్యాలీలు నిర్వహించాలన్నా ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. రాష్ట్ర స్థాయికి సంబంధించిన పోస్టర్లు కానీ, వీడియో వెహికల్ గాని, సీఈఓ గారిచే పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో ప్రచారానికి నిర్వహించి వీడియో వెహికల్ కు, హెలి ప్యాడ్స్ కు, ఎయిర్ బెలూన్స్ కు, జిల్లా కలెక్టర్ నుండి అనుమతులు పొందవచ్చునన్నారు. లోకల్ మీటింగ్స్, ర్యాలీలు,



ఇతర ప్రచారాలకు ఆర్ఓ ద్వారా అనుమతులు పొందవచ్చునన్నారు. అనుమతులకు ఫిజికల్ గా కూడా దరఖాస్తు చేసుకోవచ్చుని, అనుమతులు ఇచ్చేటప్పుడు డిజిటల్ గానే అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. డెలిషన్స్‌కు సంబంధించి నిన్నటి రోజున అనగా 26వ తేది నాటికి నిలిపివేయడం జరిగిందన్నారు. 18 సంవత్సరాల నిండిన వారు ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవచ్చన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఎన్నికల నియమావళిలో ఉల్లంఘనలు జరిగితే మా దృష్టికి తేవాలని రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు. సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి కె.పుల్లారెడ్డి, తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రెటరీ ఎల్.వి.ప్రసాద్, బిజెపి స్టేట్ ఎలక్షన్ సెల్ ప్రతినిధి సాయి ప్రదీప్, సిపిఐ పార్టీ ప్రతినిధి కె.వి.నారాయణ, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి జాన్ విల్సన్, బిఎస్పి ప్రతినిధి అరుణ్ కుమార్ ఆప్ పార్టీ ప్రతినిధి మహమ్మద్ అలీ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల్లో ఎన్నికల సమరశంఖారావం పూరించిన ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి

**నంద్యాల క్రైం, మార్చి 27, ప్రభాతవార్త:** నంద్యాల నియోజకవర్గంలో బుధవారం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిశోర్‌రెడ్డి నంద్యాల పట్టణం 6వ వార్డు నుండి ఎన్నికల సమరశంఖారావం పూరించారు. ముందుగా నాన్న మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి, చిన్నాన శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆశీస్సులు తీసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి సమరశంఖారావాన్ని పూరించారు. ఆత్మకూరు బస్టాండ్ ఏరియాలో వినాయకగుడిలో, ఎదురుగా ఉన్న దర్గాలో అనంతరం జగజ్జననీ దేవాలయంలో పూజలు నిర్వహించారు. ప్రచారంలో భాగంగా వైసీపీ చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చూసి రానున్న ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ప్రజలను కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీదర్, పాంషావలి, ఆ వార్డు కౌన్సిలర్ పురంధర్‌కుమార్, మాజీ కౌన్సిలర్ పడగండ్ల సుబ్రమణ్యం హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఐదు సంవత్సరాల కాలంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలియజేస్తు ప్రచారంముందుకు సాగించారు. గత ఏ ప్రభుత్వం ఎప్పుడు చేపట్టనటువంటి విధంగా ప్రతిగడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి తెలియజేయడం జరిగిందన్నారు. జగనన్న ప్రభుత్వంలో పారదర్శక పాలన, అవినీతికి తావులేకుండా ప్రజలకు మేలు చేసి నేడు ధైర్యంగా



ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడుగుతున్నామన్నారు. నంద్యాల నియోజకవర్గంలో 225 రోజుల పాటు ప్రతివార్డు గ్రామానికి వెళ్లి గడప గడపను తాకినట్లు తెలిపారు. నేడు ప్రతిపక్షాలు వెళ్లి ఓటు అడిగే పరిస్థితి లేదన్నారు. కూటమిగా ఏర్పడి ఒక్కొక్కరు కాకుండా అందరు కలిసి కట్టుగా చేస్తున్న ప్రయత్నాలు విఫలం ఖాయమన్నారు. రాష్ట్రంలో జగనన్న పనిచేశారు కాబట్టి ఓట్లు అడుగుతున్నామన్నారు. 15 సంవత్సరాలుగా నంద్యాల నుండి టిడిపి అభ్యర్థిగా పోటీచేయుచున్న వారు మంత్రిగా, డిప్యూటి స్పీకర్‌గా, కౌన్సిల్ చైర్మన్‌గా అనేక పదవులు చేపట్టినా నంద్యాలకు ఏమిచేశారోచెప్పాలన్నారు. కేవలం వైసీపీ ప్రభుత్వంలో మూడు సంవత్సరాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. పగలు పొత్తులతో మూడు కండువాలు వేసుకొని తిరుగుతూ రాత్రి మాత్రం చీకటి మంతనాలు చేస్తున్నారని నంద్యాల్లో పొత్తులు పెట్టుకున్నా ధైర్యంగా కండువాలు కప్పికొని ప్రచారానికి వెళ్లలేని నాయకులను ప్రజలు గమనించాలన్నారు. సి ఎ ఎను అమలుకు నాడు వ్యతిరేకించిన వీరంతా నేడు వారితోనే వంతపాటు పాడుతున్నారని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారన్నారు. 40 సంవత్సరాలు ఇండస్ట్రీ ఉన్న టిడిపి అభ్యర్థి నంద్యాలను గాలికివదిలేశారని అరోపించారు. నేడు తామిచ్చిన వాటి గురించిచేసిన వాటి గురించి ప్రజల్లోకి వెళ్తున్నామని ప్రతిపక్షాలు మాత్రం చేస్తామని చెబుతున్నారని వీరిని ఎలా నమ్ము ్మతారో చూడాలన్నారు. నంద్యాలలో నాల్గవసారి వైసీపీ జెండా ఎగురవేయడం ఖాయమని ఎమ్మెల్యేగా శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి గెలువడం తథ్యమన్నారు. నూటికి నూరుశాతం వైనాట్ 175కు 175 గెలుపుతో జూన్ 4న రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి సిఎంగా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఏపీఎస్పీడిసిఎల్ డైరెక్టరు శశికళారెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, గోస్పాడు మండల కనీ ్వనర్ రాజశేఖర్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర సోషల్‌మీడియా అధ్యక్షులు పిపి మధుసూధన్‌రెడ్డి, నంద్యాల మండల కన్వీనర్ బసవేశ్వర్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ విజయశేఖర్‌రెడ్డి, దృశ్యకళల డైరెక్టరు సునీత అమృతరాజ్, జాకీర్ ఉశేన్, పున్నాశేషయ్య, కన్వీనర్లు దాల్‌మిల్ అమీర్, సాయిరాంరెడ్డి, సలాముల్లా, వైసీపీ నాయకులు అదిరెడ్డి, జగదీష్‌రెడ్డి, కో-అప్షన్ సభ్యులు, వార్డు ఇంచార్జీలు, గిరిజన సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోడౌన్‌ల పరిశీలన

**రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చెక్ చేసిన కలెక్టర్ డాక్టర్ జి.సృజన.**

**కర్నూలు, మార్చి 27, ప్రభాతవార్త :** ఈవిఎం గోడౌన్ లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన పరిశీలించారు. బుధవారం కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవిఎం గోడౌన్‌లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి సృజన, మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, డిఆర్ఓ కె మధుసూదన్ రావులతో కలిసి పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లోని ఈవిఎం గోడౌన్‌లను మరియు స్ట్రాంగ్ రూమును ప్రతి మూడు నెలలకు ఒక్కసారి పరిశీలించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ రోజు కూడ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించడం జరిగిందన్నారు. సాధారణ ఎన్నికల కార్యక్రమంలో భాగంగా మే 13వ తారీఖున పోలింగ్ జరగనున్న నేపథ్యంలో మే 12వ తేదీన ఈవీఎంల ర్యాండమైజేషన్ జరిగి అదే రోజు జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాలకు ఈవీఎంలను పోలీస్ బందొబస్తు మధ్య పంపించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ వెంట ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ మురళి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి కె.పుల్లారెడ్డి, తెలుగుదేశం పార్టీ జనరల్ సెక్రెటరీ ఎల్.వి.ప్రసాద్, బిజెపి స్టేట్ ఎలక్షన్ సెల్ ప్రతినిధి సాయి ప్రదీప్, సిపిఐ పార్టీ ప్రతినిధి కె.వి.నారాయణ, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి జాన్ విల్సన్, బిఎస్పి ప్రతినిధి అరుణ్ కుమార్, ఆప్ పార్టీ ప్రతినిధి మహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు

## వెల్దుర్తిలో తెదేపా ఇంటింటి ప్రచారం

**- రాష్ట్రం బాగుపడాలంటే తెదేపా ప్రభుత్వం రావాలి...**



**వెల్దుర్తి,మార్చి27,ప్రభాతవార్త :** రాష్ట్రం బాగుపడాలంటే తెదేపా ప్రభుత్వం రావాలి అని పత్తికొండ నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కెఇ శ్యాంబాబు అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పటణంలో 8,11వార్డులతో పాటు మరి కొన్ని వార్డులలో తెదేపా నాయకులు,కార్యకర్తలతో కలిసి కెఇ శ్యాంబాబు బుధవారం ఇంటింటి ప్రచారం చేశారు.ఆయా వార్డుల్లో ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు తెదేపా ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను వివరించారు.మీ పిల్లల భవిష్యత్ బాగుపడాలంటే చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని బలపరచాలన్నారు.నన్ను మీ ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు.మీరు పడిన కష్టాలు ఇకపై పడకుండా ఉండాలంటే సైకిల్ గుర్తుకే ఓటు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు,జనసేన పత్తికొండ నాయకులు రాజశేఖర్,మండల తెదేపా అధ్యక్షులు టిఇ.బలరాంగౌడ్,నాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి,మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్,సూదేపల్లి జయరాముడు,అమర్‌నాథ్‌గౌడ్,లక్ష్మీరెడ్డి,రామాంజనేయులు,వీరభద్రుడు,రామచంద్ర నాయుడు, మెకానిక్ నారాయణగౌడ్,సుధాకర్‌గౌడ్,బజారు,మాజీ జడ్పీటిసి ఐజయ్య,రాఘవేంద్రగౌడ్,రాజశేఖర్,మోష,గిడ్డయ్య, రాంబాబు,సూరి,ప్రసాద్,మహేష్,బిజెపి నాయకురాలు శాంతి,వెల్దుర్తి మండల జనసేన నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో నంద్యాల అభివృద్ధి శూన్యం

**- తెదేపా అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండీ.ఫరూక్**



**నంద్యాల, 27 మార్చి, ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వ హయాంలో నం ద్యాలలో అభివృద్ధి శూన్యమని మాజీ మం త్రి, నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండీ.ఫరూక్ ఆరోపించారు. బుధవారం తెదేపా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నంద్యాలకు ఏమి చేశాడో చెప్పి నంద్యాలలో పర్యటించాలన్నారు. 5సంవత్సరాల కాలంలో వైసీపీ పాలనలో నంద్యాలలో ఎలాంటి అభివృద్ధి లేదని కేవలం తెదేపా హయాంలో చేసిన అభివద్ధే కనపడుతుందన్నారు. తెదేపా అధికారంలో ఉన్న సమయంలో చేపట్టిన రోడ్ల వెడల్పు, రహదారులు ఇతరత్రా అభివృద్ధి పనులకు తామే అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటూ ప్రారంభించుకుంటున్నారని విమరి ్శంచారు. నంద్యాలలో ఒక పరిశ్రమను కూడా ఏర్పాటు చేయలేదని అలాగే రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టును నిర్మించలేదని నీరు, నిధులు, నియమాకాలు కల్పించడంలో ఈ వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. అభివృద్ధి అంటే తెలుగుదేశం అని మరో 50రోజుల్లో ఈ వైసీపీ పాలనకు ప్రజలు చరమగీతం పాడనున్నారని, తెదేపా అధికారంలోకి రాగానే పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడంతో పాటు పెరిగిన ధరలను తగ్గించి ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని ఫరూక్ హామీ ఇచ్చారు.

## ఎస్‌బిఐ డెబిట్ కార్డుల చార్జీలు ఏప్రిల్ I నుంచి పెంపు

**నంద్యాల విద్య, మార్చి 27, ప్రభాతవార్త:** దేశంలో అతిపెద్ద ప్రభుత్వరంగ బ్యాంకు అయిన ఎస్‌బిఐ వినియోగదారులపై మరో భారం మోపింది. ఏప్రిల్ 1 నుంచి డెబిట్‌కార్డు మెయింటెన్స్ చార్జీలు పెంచేందుకు రంగం సిద్ధం చేసినట్లు ఉత్తర్వులు జారీచేసింది. వివిధ రకాల కార్డులపై ఏడాదికి రూ.75లు మేర చార్జీలు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఇప్పటి వరకు క్లాసిక్, సిల్వర్, గ్లోబుల్, కాంట్రాక్టు లెస్ డిబెట్‌కార్డులపై గతంలో ఏడాదికి రూ.125లు చార్జీ చేస్తుండగా ఏప్రిల్ 1 నుంచి రూ.200 కానున్నట్లు సమాచారం.

## ముగిసిన పదవతరగతి పరీక్షలు

**- చివరి సోషల్ పరీక్షకు 1699 మంది గైర్హాజరు**



**నంద్యాల విద్య, మార్చి 27, ప్రభాతవార్త:** ఈనెల 18 నుంచి ప్రారంభమైన 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారం సాంఘీక పరీక్షతో పూర్తి అయ్యాయి. సోషల్ స్టడిస్ పరీక్ష బుధవారం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈపదవ తరగతి పరీక్షల్లో జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్కరు మాల్‌ప్రాక్టిస్‌కు పాల్పడకుండా పరీక్షలు జరగడం విశేషం. జిల్లాలో 134 పరీక్షా కేంద్రాల్లో 25,984 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 24,285 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 1699 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షల రాష్ట్ర పరిశీలకురాలు ఆర్ఎస్ గంగాభవానీ అధ్వర్యంలో ఫ్లయింగ్‌స్కాడ్ టీమ్‌లు 30 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈపరీక్షల్లో ఏ ఒక్క విద్యార్థి కూడ డిబార్‌కాకపోవడం విశేషం. 2022లో జిల్లాలోని కొలిమిగుండ్ల మండలం అంకిరెడ్డి పల్లెలో ప్రశ్నపత్రం బయటకు వచ్చిందన్న ఆరోపణలో సుమారు 15 మంది ఉపాధ్యాయులు సస్పెన్షన్‌కు గురికావడం, క్రిమినల్‌కేసులు నమోదు చేయడం జరిగింది. ఇంత ప్రశాంతంగా పరీక్షలు జరపడం జిల్లా కలెక్టరు అదేశాల మేరకు డిఈఓ ప్రత్యే ్యకమైన చర్యలు చేపట్టడంతో సాధ్యమయిందని పరీక్షల్లోని డిపార్టుమెంటల్ అధికారులు, చీఫ్ సూపరిండెంట్‌లకు,ఇన్విజిలేటర్లు చేసిన కృషిని జిల్లా విద్యాశాఖాధికారి అభినందించారు. ఇన్నాళ్లు పుస్తకాలతో కుస్తీపట్టిన విద్యార్థులు ఒక్కసారిగా పరీక్షలు ముగియడంతో ఆనందంతో కేరంతలు కొట్టారు. పరీక్ష అయిపోయాక ఈలలు వేస్తు, చప్పట్లు కొడుతూ రోడ్లవెంట పరుగులు తీశారు. కొన్ని కేంద్రాల్లో మాత్రమే కొంతమంది విద్యార్థులకు గురువారం సంస్కృతం పరీక్ష నిర్వహించనున్నారు.

## త్వరలోనే నా కార్యకర్తలు శభవార్త వింటారు

**- తప్పకుండా టిడిపి టికెట్ నాకే వస్తుంది :-టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి**



**మంత్రాలయం, మార్చి 27,ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గంలోని నా కార్యకర్తలు త్వరలోనే శుభవార్త వింటారని టిడిపి అధిష్టానం టిడిపి టికెట్ విషయంలో పున: పరిశీలన చేసి నాకే టిడిపి టికెట్ వస్తుందని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు.బుధవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో కోసిగి మండలం జుమ్మాలదిన్నె,గౌడుగల్,వందగల్,నేలకోసిగి, కోల్మాన్‌పేట, దిద్ది,ఆర్లబండ తదితర గ్రామాల నాయకులు,కార్యకర్తలతో భవిష్యత్ కార్యాచరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ టిడిపి అధిష్టానం టికెట్ విషయంలో తప్పకుండా మనకు న్యాయం చేస్తుందన్నారు.ప్రచారానికి కార్యకర్తలు సిద్దంగా ఉండాలన్నారు.కావున ఎవరు కూడా అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్రకార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి,మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్,బిసిసెల్ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి,భరద్వాజ్‌శెట్టి, చావడి వెంకటేష్, కృష్ణమోహన్‌రెడ్డి,విజయరా మిరెడ్డి,అశోక్‌రెడ్డి,చిన్న భీమన్న,వట్టెప్ప నరసింహులు పాల్గొన్నారు.

## వైకాపా పార్టీతోనే అభివృద్ధి,సంక్షేమం సాధ్యం..!

**:- తెదేపా నుండి వైకాపాలోకి చేరిన ఆలూరు నియోజకవర్గ 6మండలాల రజక సంఘం నాయకులు :- ఆలూరు వైకాపా ఇంచార్జ్ విరుపాక్షి**



**ఆలూరు,మార్చి 27,ప్రభాతవార్త :** వైకాపా పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం సాధ్యమని ఆలూరు వైకాపా ఇంచార్జ్ విరుపాక్షి అన్నారు. బుధవారం ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలం ఎండి హళ్లి గ్రామానికి చెందిన తెదేపా వైస్ సర్పంచ్ గిడ్డప్ప,లక్ష్మి దంపతులతో పాటు తాలుకలోని 6మండలాల రజక సంఘం నాయకులు వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లా,తాలుక రజక సంఘం అధ్యక్షులు చాకలి శంకర్,హొళగుంద మేజర్ గ్రామ పంచాయతీ వైస్ సర్పంచ్ మీనాక్షమ్మ,దొడ్డబసప్పల ఆధ్వర్యంలో వైకాపా పార్టీలోకి చేరారు. వారికి వైసిపి ఇంచార్జ్ విరుపాక్షి వైసిపి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విరుపాక్షి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు. నాలుగున్నరేళ్ల సుపరిపాలనలో సిఎం జగన్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా నెరవేర్చి రాష్ట్ర ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. త్వరలో జరుగనున్న ఎన్నికల్లో ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు,ఎంపి అభ్యర్థి బివై రామయ్యకు ప్రతిఒక్కరు ఓటు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.